IRS PUBLICATIONS
irspublications12@gmail.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

గురువారం, 15 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 67 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

# ఎపిలో సోలార్ పవర్‌కు ప్రాధాన్యం

## ఎన్టీపిసిలో ఎపి ప్రభుత్వం ఒప్పందం

## చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ



అమరావతి,ఆగస్ట్14(సూర్యవాస్తవం): ఎన్టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ కార్యాలయాలపై 300 మెగావాట్ల సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎన్టీపీసీ- ఏపీ నెడ్ క్యాప్ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలపై సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు వీలుగా సంస్థల మధ్య ఒప్పందం చేసుకున్నాయి. 2025 నాటికి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ప్యానెల్స్ అమర్చాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సౌర విద్యుత్ ఉత్పత్తి చేయటంతో పాటు పొల్యూషన్ తగ్గింపు దిశగా 25 ఏళ్ల పాటు ఈ ఒప్పందం విద్యుత్ వ్యయాన్ని తగ్గిస్తుంది అన్నారు. 300 మెగావాట్ల విద్యుత్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు ద్వారా ఏటా రూ. 118.27 కోట్ల మేర విద్యుత్ ఆదా అవుతుంది.. 25 ఏళ్లలో రూ.2957 కోట్ల మేర ఆదా కానుంది.. దీంతో పాటు ఏడాదికి 3.41 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గుతుంది అని చెప్పుకొచ్చారు. 25 ఏళ్లలో 85. 25 లక్షల మెట్రిక్ టన్నుల మేర పొల్యూషన్ తగ్గించగలం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

### ఉచిత ఇసుక పాలసీపై దుష్ప్రచారం

**వైసిపి నేతల తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలి**
**టిడిపి నేతలతో బాబు వీడియో కాన్ఫరెన్స్**

అమరావతి,ఆగస్ట్14(సూర్యవాస్తవం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన నూతన ఇసుక విధానంపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా ఇసుక దోచుకున్నారని, మద్యం దుకాణాల ద్వారా వైసీపీ నేతలు అక్రమంగా సంపాదించారని సీఎం మండిపడ్డారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన ఉచిత ఇసుక విధానంపై వైసీపీ నేతలు

మిగతా 3లో..




## వీరాధి వీరుడు. మహా ధీరుడు.. !

# షహీద్ టిప్పు సుల్తాన్

-మాతృభూమి రక్షణకు., అసమాన ప్రాణత్యాగం..
-రణ భూమిలోనే.. అమరుడైన తొలి యోధుడు..
- బ్రిటీషర్లకు తలవంచని దీశాలి..
- వీరవిక్రముడికి భారజాతి నివాళి




సూర్యవాస్తవం, ప్రత్యేక ప్రతినిధి:-

**మాతృభూమి కోసం ప్రాణత్యాగం:-**

మాతృభూమి కోసం ఆంగ్లేయులతో పోరాడి యుద్ధరంగంలో అసు వులు బాసిన మొట్ట మొదటి యోధుడు టిప్పు సుల్తాన్ 1750 నవంబర్ 10. దేవన హళ్లి లో జన్మించారు. మన భారతదేశాన్ని ఆక్రమించడానికి వచ్చిన బ్రిటీష్ సామ్రాజ్యవాద ముష్కరులతో పోరాడి యుద్ధరంగంలోనే నేలకొరిగిన మొట్ట మొదటి యోధుడు టిప్పుసుల్తాన్ అని చెప్పవచ్చు. టిప్పు సుల్తాన్ మత సామ రస్యం ,పరమత సహనం, సోదరభావం, వసుధైక కుటుంబ నిర్మాణం కోసం చివరి శ్వాస వరకు అహర్నిశలు ఉద్యమించిన మహా మనీషి అని చెప్పుకోవచ్చు.

మిగతా 2లో..

## పంద్రాగస్ట్ వేడుకలకు ఎర్రకోట సిద్ధం

**జాతీయ జెండా ఆవిష్కరించనున్న ప్రధాని మోడీ**
- 6వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం
- ఢిల్లీ విమానాశ్రయంలో తనిఖీలు ముమ్మరం
- ఢిల్లీలో హైఅలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ఉగ్రమూకల హెచ్చరికలతో అప్రమత్తం
- అడుగడుగునా తనిఖీలు ముమ్మరం

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సూర్యవాస్తవం): 78వ స్వాతంత్య్ర వేడుకల నిర్వహణకు దిల్లీలోని ఎర్రకోట ముస్తాబయ్యింది. ఈ వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం అందింది. ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన వారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత బృందాలకు కూడా ఆహ్వానం పంపింది.ఎర్రకోట వేదికగా గురువారం జరగనున్న 78వ స్వాతంత్య్ర వేడుకలకు దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా

మిగతా 3లో..



# అగ్రిగోల్డ్ భూములు కాజేసి అమ్మకాలా?

- అవినీతి బయటపడగానే
- కక్ష సాధింపు అంటారా
- రాజకీయం చేసి లబ్ధి
- పొందాలను కోవడం సిగ్గుచేటు
- మాజీమంత్రి జోగిరమేష్‌పై
- మండిపడ్డ మంత్రి పార్థసారథి

**కులం కార్డును ప్రయోగించడం దారుణమన్న అనూరాధ**

అమరావతి,ఆగస్ట్14(సూర్యవాస్తవం): మాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు అగ్రిగోల్డ్ వ్యవహారంలో అరెస్టవ్వడంలో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. వైకాపా ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ది పొందాలనుకోవడం సిగ్గుచేటని అన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వానికి కక్ష సాధించాలని ఉంటే వైకాపా నేతలు బయటికి వచ్చి ఈ విధంగా మాట్లాడతారా అని ప్రశ్నించారు. చట్టానికి ఓసీ, బీసీ అని ఉండదన్నారు.

మిగతా 3లో..




## ఖనిజ సంపదపై రాయల్టీ వాపస్ చేయాలి

- బకాయిలు తీసుకునే హక్కు రాష్ట్రాలకు ఉంది
- కేంద్రం 12 ఏళ్లలోపు బకాయిలు చెల్లించాలి
- రాష్ట్రాల హక్కులపై స్పష్టంచేసిన సుప్రీంకోర్టు

**సుప్రీం తీర్పుతో రాష్ట్రాలకు తిరిగిహక్కులు**



న్యూఢిల్లీ,ఆగస్ట్14(సూర్యవాస్తవం): ఖనిజ భూములు, గనులపై రాయల్టీ వాపస్ విషయంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది. 2005 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం నుంచి రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ ఏడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది.

మిగతా 3లో..

## ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు పోస్టింగ్

అమరావతి,ఆగస్ట్14(సూర్యవాస్తవం): సీనియర్ ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. కేంద్ర డిప్యుటేషన్ నుంచి ఏపీకి తిరిగొచ్చిన ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించింది. పోలీస్ ఆర్గనైజేషన్ ఐజీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌కు బాధ్యతలు చేపట్టాల్సిందిగా ఆదేశాలిచ్చింది. గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టేందుకు వీలుగా ఏపీలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ పనిచేస్తోంది. అనంతపురం జేసీగా డి.హరితకు ఇచ్చిన పోస్టింగ్‌ను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆమెను ఆదేశించింది. ఆమెకు పోస్టింగ్ ఇస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది.

మిగతా 3లో..

## తెలుగుదేశం పార్టీ నేత దారుణ హత్య

శ్రీనివాసులును వేటకొడవళ్లతో నరికి చంపిన ప్రత్యర్థులు



పత్తికొండ రూరల్ (సూర్య వాస్తవం):



పాతకక్షలతో మాజీ సర్పంచ్ శ్రీనివాసులును దారుణ హత్య చేసిన ఘటన కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హొసూర్‌లో జరిగింది. ఉదయం బహిర్భూమి కి వెళ్లిన సమయంలో శ్రీనివాసులును వేటకొడవళ్లతో నరికి చంపారు.శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్త అని పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శాంబాబు... మృతదేహాన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు. కుటుంబసభ్యులను ఓదార్చి... వారికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. హొసూర్ గ్రామానికి చేరుకుని హత్య

మిగతా 3లో..

## తిరుమలలో నిండిన కంపార్ట్‌మెంట్లు ..

స్వామివారి దర్శనానికి 18 గంటల సమయం



తిరుమల,ఆగస్ట్14(సూర్యవాస్తవం): తిరుమల లో భక్తుల రదీ పెరిగింది. శ్రావణమాసాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుంటున్నారు. దీంతో కొండపై ఉన్న 31 కంపార్టుమెంట్లు పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతుందని అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 73,246 మంది భక్తులు దర్శించుకోగా 28,133 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.35 కోట్లు వచ్చిందన్నారు.

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

కెప్టెన్ వీరమరణం. నలుగురు ఉగ్రవాదుల హతం

శ్రీనగర్,ఆగస్ట్14(సూర్యవాస్తవం): స్వాతంత్య్ర దినోత్సవానికి ఒక రోజు ముందు.. జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ సమయంలో భారత సైన్యానికి చెందిన 48 నేషనల్ రైఫిల్స్‌కు చెందిన ఒక కెప్టెన్ వీరమరణం పొందాడు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక పౌరుడు కూడా గాయపడ్డాడు. మరో నలుగురు ఉగ్రవాదులు

మిగతా 3లో..

## ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని

భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సూర్యవాస్తవం): న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని నియమితులయ్యారు. ఈ మేరకు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న రుచిరా కాంబోజ్

మిగతా 3లో..



# వీరాధి వీరుడు. మహా ధీరుడు.. !
# షహీద్ టిప్పు సుల్తాన్

మొదటిపేజీ తరువాయి..



**శృంగేరి మఠానికి రక్షణ :-**

1791లో మరాఠా సైన్యం శృంగేరి శంకరాచార్యుల మఠంపై దాడిచేసి అనేక మందిని చంపేసినారు. వందలాది మంది క్షతగాత్రులైనారు. మఠంలోని విలువైన వస్తువులు దోచుకొన్నారు. సర్వం కోల్పోయిన శంకరా చార్యుల వారు టిప్పు సుల్తాన్ సహాయం కోరారు. శంకరాచా ర్యులకు, టిప్పు సుల్తాను ఈ మేరకు కన్నడ భాషలో 30 ఉత్తర ప్రత్యుత్తరాలను 1916లో మైసూరు పురాతత్వ డైరెక్టర్ కనుగొన్నారు. మరాఠా సైనిక దాడి పట్ల టిప్పు తీవ్ర మనోవేదన వ్యక్తం చేశారు. వెంటనే శంకరాచార్యుల వారికి 200 రహతిలు డబ్బు, ఇతర వస్తువులను అందజేయాలని బెద్నూరు అధికారి ని ఆదేశించారు. అసమాన సమతావాది:- టిప్పు సుల్తాన్ హిందూ మతాచారాలను గౌరవించేవాడని, చరిత్రకారుడు బిఎ సాలెతొరె పేర్కొన్నాడు. మేల్కోటేలోని వైష్ణవ దేవాలయాన్ని సకల విధాల పోషించుటమే కాకుండా అక్కడ వైష్ణవ కీర్తనలు సంప్రదాయ పద్ధతిలో పఠించాలన్నాడు. మేల్కోటే దేవాలయంలో ఇప్పటికీ టిప్పు సుల్తాన్ బహుకరించినట్లు వ్రాసిన బంగారు, వెండి పాత్రలు న్నాయి. 1782 నుండి తను చనిపోయే వరకు ఆలయాలకు అగ్రహారాలు :- ఆయన తన రాజ్యంలో ఉన్న దేవాలయాలకు 34 అగ్రహారాలు ఇచ్చినట్లు రికార్డులున్నాయి. అనేక దేవాలయాలకు బంగారు, వెండి ఆభరణాలిచ్చాడు.
నంజన్గుడి శ్రీకంఠేశ్వర దేవాలయానికి ఆయన బహుకరించిన విలువైన రాళ్ళు పొందిగిన పై కప్పు ఇప్పటికీ వుంది.

**హిందువులకు పెద్దపీట :-**

టిప్పు సుల్తాన్ రాజ్యంలో ముఖ్యమైన పదవుల్లో హిందువులు వుండే వారు. ఆయన కోశాధికారి కృష్ణారావు, తపాల, పోలీసు శాఖ మంత్రి శామయ్య అయ్యంగార్, ఆయన సోదరుడు రంగ అయ్యంగార్ ముఖ్య మైన ప్రభుత్వ అధికారి. టిప్పు సుల్తాన్ జమా నాలో ముఖ్యమైన "మిర్ ఆషఫ్" పదవిని పూర్ణయ్య నిర్వ హించేవాడు. మొఘల్ దర్బారులో టిప్పు సుల్తాన్ ఏజెంట్లుగా మూల్ చంద్, సుజవ్ రాయ్ ఉండేవారు. ఆయన సైనికాధికారి "పేష్కార్"గా ఉన్న సుబ్బారావు హిందువే.
సంస్కరణల అమలు విషయంలో వ్యక్తిగత కష్టనష్టాలను టిప్పు సుల్తాన్ ఖాతరు చేయలేదు.

వ్యభిచారం, బానిసత్వం, బహుభర్తృత్వం, మద్యపానాన్ని నిషేధించాడు. మలబారు మహిళలు నడుంపై భాగాన ఎటువంటి అచ్చాదన లేకుండా అర్ధనగ్నంగా తిరగటం గమనించి ఈ దురాచారాన్ని వివక్షను నిర్మూలన చేసి మహిళలంతా రవికలు ధరించాలని ఆజ్ఞలు జారీ చేసినాడు. నరబలులను నిషేధించాడు. పకీరులు-సన్యాసులు మాదక ద్రవ్యాలు తీసుకోవటం తీవ్రమైన నేరంగా పరిగణించాడు. అనాథలైన బాలికల క్రయ విక్రయాలు తీవ్ర నేరంగా ప్రకటించి పొగాకు సేవనం అనారోగ్యమని నిషేధించాడు. దుబారాలను తగ్గించాలని వ్యక్తి తన సంపాదనలో 1 శాతం కంటే ఎక్కువ విలాసాలకు ఖర్చు చేయరాదని ఆజ్ఞలు జారీ చేసినాడు. చిన్న చిన్న నేరాలకు పాల్పడిన వారికి విధించే శిక్షలు సమాజానికి ఉపయోగపడాలని భావించి, గ్రామ పొలిమేర్లలో మొక్కలు నాటి సక్రమంగా నీళ్ళుపోస్తూ పెరిగినంత వరకు వాటి సంరక్షణ బాధ్యత నిర్వహించాలని 1792లో శాసనం చేశాడు.
అన్ని రంగాలలో ప్రజల ఉన్నతికి, వారి సంక్షేమానికి వినూత్న చర్యలు చేపట్టారు. ప్రజా జీవనరంగంలో పలు విప్లవాత్మక మార్పులు చేశారు. ఆ కారణంగా ఏర్పడిన అనుకూల వాతావరణాన్ని ప్రస్తావిస్తూ ప్రముఖ చరిత్రకారుడు జేమ్స్మల్ తన (హిస్టరీ ఆఫ్ బ్రిటీష్ ఇండియా) లో భారతదేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలందరి కంటే టిప్పు రాజ్యంలోని ప్రజలు సంతోషంగా ఉన్నారు. పంటలు బాగా పండుతున్నాయన్నారు. చేతి వృత్తి కళాకారులకు నిపుణులను రప్పించి శిక్షణ ఇప్పించాడు. నూతన తరహా సహకార బ్యాంకులను ఏర్పాటు చేశాడు. సంపన్న వర్గాల పెత్తనం తగ్గించేందుకు చర్యలు తీసుకొన్నాడు. తూనికలు-కొలతల వ్యవస్థను ఆధునీకరించాడు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి ఎగుమతులు చేపట్టాడు. నావికా వ్యాపారాన్ని వృద్ధి చేసి వర్తక-వాణిజ్య పారిశ్రామిక రంగాలలో ప్రభుత్వం పాత్రను అధికం చేస్తూ "ప్రభుత్వ వ్యాపార సంస్థను "స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్" ఏర్పాటు చేశాడు. వ్యవసాయ భూములకు నీటి పారుదల సౌకర్యం కల్పించేందుకు శ్రద్ధ వహించాడు.
నాడు కావేరి నదిపై ఎక్కడైతే ప్రాజెక్టు కట్టాలని ఆయన ఉద్దేశించాడో, ఈనాడు "కృష్ణరాయసాగర్" అక్కడే నిర్మాణమైంది. శాస్త్ర, సాంకేతిక రంగంలో కూడా టిప్పు సుల్తాన్ తన కాలానికి మించిన ఆవిష్కరణలు చేశాడు. ముఖ్యంగా సైనికరాకెట్ల విషయంలో రూపకల్పనలో ఆయన గొప్ప అద్భుతాలు సాధించాడు. ఆయన హయాలో రూపొందించబడిన కాంగ్రీవ్ రాకెట్లు ఆనాడు బ్రిటీష్ టెక్నాలజీని మించిపోయినాయి. యుద్ధ రంగంలోనేకాదు పారిశ్రామికంగా ఆయన అనేక విధాల పరిశోధనలు చేశాడు. మైసూరు పట్టుపరిశ్రమ ముందడగు వేసేందుకు కృషి చేశాడు. టిప్పు సుల్తాన్ తన తండ్రి హైదర్ అలీ నాయకత్వంలో 15వ ఏటనే యుద్ధరంగంలోకి దిగి యుద్ధ వ్యూహాల్లో రాటుదేలి 1782లో హైదర్ ఆలీ మరణం తరువాత ఆయన మైసూరు రాజ్యానికి సుల్తాన్ అయినాడు. నిజానికి హైదర్ అలీ రాజరిక వంశం నుంచి వచ్చినవాడు కాదు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి మైసూరు రాజు సైన్యంలో మెట్టుమెట్టు ఎదిగి చివరికి పాలకుడైనాడు. తన తండ్రిలాగే రాజ్యాన్ని విస్తరించే క్రమంలో టిప్పుసుల్తాన్.... విశ్వ ప్రయత్నాలు చేస్తున్న బ్రిటీష్ వారి తో మూడు యుద్ధాలు చేశాడు. చివరికి 1799లో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ సేనలు మైసూరు రాజధాని శ్రీరంగపట్టణం కోటను దిగ్బందం గావించినప్పుడు టిప్పుసుల్తాన్ కోటను రక్షించుకునే క్రమంలో యుద్ధరంగంలోనే 1799, మే 4 పొందాడు .
బ్రిటిష్ సైన్యం నగర ప్రకారాలను పగులగొట్టి లోపలికి ప్రవేశిస్తుంటే టిప్పుకు సలహాదారుగా ఉన్న ఫ్రెంచ్ సైనికాధికారి ఆయనను రహస్య మార్గం గుండా తప్పించుకోవాలి అని సలహా ఇచ్చాడు. నక్కలాగా వందేళ్లు బతికే కన్నా పులిలా ఒక్క రోజు బతికితే చాలు" అని చెప్పి ఆయన యుద్ధంలో వీరమరణం పొందాడు. బ్రిటీష్ సామ్రాజ్యవాద దురాక్రమణను వ్యతిరేకించినందుకు తొలితరం బ్రిటీష్ చరిత్రకారులు టిప్పుసుల్తాన్కు వ్యతిరేకంగా రాసిన రాతల వెనుక కూడా ఇప్పటి టిప్పు సుల్తాన్ వ్యతిరేకులకు ఒక ప్రయోజనం వుంది. టిప్పు సుల్తాన్ బ్రిటీష్ సామ్రాజ్యవాదులను వ్యతిరేకించినందుకే నాటి చరిత్రకారులైన కిర్క్ పాట్రిక్, విల్కిస్ వారు ఆయనకు వ్యతిరేకంగా లేనిపోనివి రాశారని తదుపరి చరిత్రకారులైన బ్రిట్బాంక్, మొహిబుల్ హాసన్, ఎఎస్ చెట్టి, ఇర్ఫాన్ హబీబ్ వంటి వారు తెలియజేశారు. నిజానికి టిప్పుకు వ్యతిరేకంగా వ్రాసిన కిరొ పాట్రిక్, విల్కిస్లు టిప్పు సుల్తాన్కు వ్యతిరేకంగా యుద్ధాల్లో బ్రిటీష్ తరపున పాల్గొన్నారని, వారిద్దరూ టిప్పుతో పోరాడిన లార్డ్ కార్న్ వాలిస్, రిచర్డ్ వెల్లెసీలకు అతి సన్నిహితులని ప్రజా చరిత్రకారిణి బ్రిట్బ్లింక్ రాశారు.టిప్పు సుల్తాన్ పాలనలో చేతి వృత్తి కళాకారులకు నిపుణులను రప్పించి శిక్షణ ఇప్పించాడు.
టిప్పు సుల్తాన్ 1782 నుండి తను చనిపోయే వరకు ఆయన తన రాజ్యంలో ఉన్న దేవాలయాలకు 34 అగ్రహారాలు ఇచ్చినట్లు రికార్డులున్నాయి. అనేక దేవాలయాలకు బంగారు, వెండి ఆభరణాలిచ్చాడు. టిప్పు సుల్తాన్ మరణ వార్త జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకొన్న టిప్పు సుల్తాన్ వీరాభిమాని మదనపల్లి రాజు ప్రపంచ జ్యుడిషియరీ రీఫార్మర్ శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న టిప్పు సుల్తాన్ జాతీయ, అంతర్జాతీయ విషయాలపై వ్యక్త పరిచిన అభిప్రాయాలనూ, దౌత్య



వ్యూహాలనూ ఆయన శత్రువు డోవ్ టన్ లాంటి బ్రిటీష్ అధికారి సైతం ప్రశంసించకుండా ఉండలేకపోయాడు మసీదు-మందిరాల మధ్య ఎలాంటి తారతమ్యం చూపలేదు. మైసూరు రాజ్యంలోని అనేక ఆలయాలకు ప్రతి ఏడాది గ్రాంటులను, ప్రత్యేక నిధులను మంజూరు చేశాడు. ఈమేరకు టిప్పు సుల్తాన్ 156 ఫర్మానాలను జారీచేశాడు.

ఈస్టిండియా పాలకులతో పోరాడుతున్నా క్రైస్తవ మతాచార్యులను అమితంగా గౌరవించిన టిప్పు సుల్తాన్
ఫ్రెంచి విప్లవం తో యూరప్ లో వ్యాపించిన ఆధునిక లౌకిక భావజాలాన్ని భారతదేశం లో ప్రవేశ పెట్టడానికి ప్రయత్నించిన మొదటి పాలకుడు టిప్పు సుల్తాన్
టిప్పు సుల్తాన్ సైన్యంలోని 19 మంది సేనాపతుల్లో 10 మంది... 13 మంది మంత్రులలో ఏడుగురు హిందువులేనని ప్రఖ్యాత చరిత్ర కారుడు బీఎన్ పాండే పేర్కొన్నారు టిప్పు సుల్తాన్ పారిశ్రామిక, వాణిజ్య రంగంలో తీసుకు వచ్చిన ఆధునిక పోకడలు, యుద్ధ సాంకేతిక రంగంలో ఆయన తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు మైసూరు రాజ్యాన్ని ఆనాడు భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యంత ఉన్నతమైన స్థానంలో నిలిపాయి టిప్పు సుల్తాన్ జాగీర్దారీ భూస్వామ్య వ్యవస్థను రద్దు చేశాడు
టిప్పు సుల్తాన్ మైసూరు రాజ్యంలోని వివిధ ప్రాంతాల్లోనే కాకుండా మస్కట్ (ప్రస్తుత ఒమన్ రాజధాని), జెడ్డా (సౌదీ నగరం), బస్రా (ఇరాక్ నగరం), పెగు (మ్యాన్మార్)లలో కూడా వాణిజ్య, పారిశ్రామిక కేంద్రాలు నెలకొల్పి అంతర్జాతీయ వాణిజ్యాన్ని అభివృద్ధి చేశాడు
1970లో ఆర్ఎస్ఎస్ ప్రచురించిన 'భారత భారతి' పుస్తకంలో కూడా టిపు సుల్తాన్ను కీర్తిస్తూ రాశారే గాని వ్యతిరేకంగా రాయలేదు.
ప్రజలు మోసాలకు గురికాకుండా తూనికలు కొలతల వ్యవస్థను ఆధునీకరించాడు.
టిప్పు సుల్తాన్ తన రాజ్యంలో మద్యపానం, వ్యభిచారాలను చాలా కఠినంగా నిషేధించాడు. గంజాయి వినియోగాన్నీ, సాగునూ నిషేధించాడు. 18వ శతాబ్దం చివరిలో యూరప్లోనే బ్రిటన్లో అత్యధిక జీవన ప్రమాణాలు, అత్యధిక నిజ వేతనాలు ఉండేవి. కానీ టిప్పు సుల్తాన్ హయాంలో మైసూర్ ప్రజల నిజవేతనాలు బ్రిటిన్ ను మించిపోయాయి. ఆ రోజున భారత దేశంలో (1990 అంతర్జాతీయ డాలరు ప్రకారం) సగటు జీవన వ్యవయం 400 డాలర్లు కాగా 1820లో నెదర్లాండ్స్లో 1,838 డాలర్లు, బ్రిటన్లో1,706 డాలర్లు ఉండేది. మైసూర్లో 2,000 డాలర్లు ఉండేది
సైనిక దళాల ప్రయాణం కోసం పెద్ద ఎత్తున రోడ్డు నిర్మాణాలు చేపట్టాడు. చామరాజ్ పేట లోని కోటె వెంకటరమణ దేవాలయాన్ని టిప్పు సుల్తాన్ తరచూ దేవాలయాన్ని సందర్శించేవారు క్రూరమైన దుర్మార్గ%శీ% గా అభం శుభం తెలియని పసి బాలికలను మహిళలను అనునిత్యం దారుణంగా అత్యాచారంచేసే దేవదాసీ పద్ధతి ని మహనీయుడు మహిళా పక్షపాతి టిప్పు సుల్తాన్ రద్దు చేసి అలాంటి దుర్మార్గులను కఠినం గా శిక్షంచాడు



టిప్పు సమర్థుడైన జనరల్ మరియు పరిపాలకుడు, మరియు, ముస్లిం అయినప్పటికీ, అతను తన హిందూ ప్రజల పట్ల విధేయతను నిలుపుకున్నాడు. అతను తన శత్రువుల పట్ల క్రూరంగా ప్రవర్తించాడు టిప్పు సుల్తాన్ వీరమరణం పొందిన రోజు అద్భుతమైన టిప్పు లైబ్రరీ కూడా చెక్కుచెదరలేదు. చరిత్ర, సైన్స్, మతానికి సంబంధించి అరబిక్, పర్షియన్, ఉర్దూ హిందీ భాషల్లో 2000కు పైగా పుస్తకాలు అందులో ఉన్నాయి.
చరిత్ర ప్రకారం కేరళలో నాడ, నయ్యర్, తియ్యర్ ఇతర శూద్ర మహిళలు తమ శరీరం నిండుగా బట్టలు వేసుకోవడాన్ని నంబూద్రీలు నిషేధించి, అర్ధనగ్న సంప్రదాయాన్ని బలవంతంగా అమలు చేసారు. నాయర్ సామాజిక వర్గానికి చెందిన యువతి రవిక వేసుకుని శ్రీ పూర్ణత్రయీ గుడికి వెళితే ఆగ్రహించి ఆమె రవికను చించేసిన క్రూరమైన కాలమది.ఇలాంటి క్రూర మైన విధానాలను టిప్పు సుల్తాన్ వ్యతిరేకించి నిర్మూలన చేశాడు ( %చీ. ఝఝుంఱఝుఅ, ా ంశీఎఝుశ్రీ ఫ్తుఙఅఅశీఏఎ శీట ×అఎఝు% బ్రిటిష్ వారి ముందు నిలబడ్డ ఒకే ఒక్క ప్రత్యర్థి టిప్పు. ఆయన కన్నా పెద్ద ప్రత్యర్థి బ్రిటీష్ వాళ్లకు లేరు. ఆయన తరువాత యుద్ధవిద్యలో బ్రిటిష్ వారిని సవాలు చేసేవారే లేకపోయారు" అని మేజర్ అలెగ్జాండర్ అలెన్ తన 'అన్ అకౌంట్ ఆఫ్ ద క్యాంపెయిన్ ఇన్ మైసూర్' పుస్తకంలో వివరించారు. "టిప్పు ఓటమి తరువాత, తూర్పు సామ్రాజ్యం మొత్తం మన కాళ్ళ మీద పడింది" అని పీటర్ ఓబెర్ అనే ఆంగ్ల జర్నలిస్ట్ తన పుస్తకం, రైజ్ అండ్ ప్రోగ్రెస్ ఆఫ్ బ్రిటిష్ పవర్ ఇన్ ఇండియాలో రాశారు. టిప్పు సుల్తాన్,అగ్రవర్ణాలకు కానుకలు భారీగా భూములు, నిధులను కేటాయించటాన్ని వ్యతిరేకించి ఆ డబ్బును ఇబ్బందుల్లో ఉన్న ప్రజల సంక్షేమం కోసం ఖర్చు పెట్టారు.
కులం, మతం పేరిట ఎన్నడూ వివక్ష ప్రదర్శించని గొప్ప మానవతావాది
వెయ్యికిపైగా శూద్ర అమ్మాయిలు కాలికట్ రాజు సమూతిరి అంతఃపురంలో అర్ధనగ్నంగా పనిచేసేవారు. టిప్పు సుల్తాన్ కాలికట్ పై దండయాత్రతో సమూతిరికి బుద్ధి చెప్పికొరడా దెబ్బలు కొట్టి, వేలాదిమంది అర్ధనగ్న మహిళలను ఆ చెరనుండి స్వేచ్ఛనిచ్చారు. నైతిక హక్కులకు రక్షణగా నిలిచారు. నిండుగా బట్టలు వేసుకోమని చెప్పారు. కొంతమంది అపోహలకు మతోన్మాదుల అబద్ధపు ప్రచారాలకు నిలదీస్తూ ముస్లిం ప్రభుత్వమని మీకెవరు చెప్పారంటూ టిప్పు సుల్తాన్ తరచూ ప్రశ్నించేవారు. మైసూరు జిల్లాలోని కాలలే గ్రామంలోని లక్ష్మీకాంత అనే గుడికి నాలుగు వెండి గిన్నెలను ఇతర బహుమానాలను బహూకరించి మతసామరస్యాన్ని చాటుకున్నారని ఎన్నోచారిత్రి క ఆధారాలుఉన్నాయి (%దీ.ాా.ఝశ్రీ౯ఝుతీవ,
%టిప్పు సుల్తాన్ రైతు ల బాధలను పరిశీలన చేసి వ్యవసాయ రంగమే దేశానికి ఆయువుపట్టని చెబుతూ దూరదృష్టితో కావేరి నదిపై ఆనకట్ట నిర్మించాలనే ముందుచూపును ప్రదర్శించారు. ఈ వివరాలు కృష్ణరాజసాగర్ డ్యాం గేట్లపై లిఖించటం ఇప్పటికీ మనం చూడవచ్చు. అందువల్ల దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి హిందూ, ముస్లిం మధ్య చిచ్చు పెట్టడానికి కొన్ని శక్తులు చరిత్రను వక్రీకరిస్తున్న చర్యల్లో భాగమే టిప్పు సుల్తాన్కు వ్యతిరేక ప్రచారం. కనీసం ఇప్పటికైనా టిప్పు సుల్తాన్ వ్యతిరేకులు చరిత్రను వక్రీకరించడం మాని దేశాభివృద్ధి కోసం వందల సంవత్సరాల క్రితమే ఎన్నో సంస్కరణలు, సంక్షేమం కోసం పాటుపడిన టిప్పు సుల్తాన్ వంటి యోధుని గురించి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, వారి వైఖరిలో మార్పు రావాలని కోరుకొంటున్నాము. వ్యభిచారం, బానిసత్వం, బహు భర్తృత్వం, మద్యపానాన్ని నిషేధించాడు. మలబారు మహిళలు నడుంపై భాగాన ఎటువంటి అచ్చాదన లేకుండా అర్ధనగ్నంగా తిరగటం గమనించి ఈ దురాచారాన్ని వివక్షను నిర్మూలన చేసి మహిళలంతా రవికలు ధరించాలని ఆజ్ఞలు జారీ చేసినాడు. నరబలులను నిషేధించాడు. పకీరులు-సన్యాసులు మాదక ద్రవ్యాలు తీసుకోవటం తీవ్రమైన నేరంగా పరిగణించాడు. అనాథలైన బాలికల క్రయ విక్రయాలు తీవ్ర నేరంగా ప్రకటించి పొగాకు సేవనం అనారోగ్యమని నిషేధించాడు. దుబారాలను తగ్గించాలని వ్యక్తి తన సంపాదనలో 1 శాతం కంటే ఎక్కువ విలాసాలకు ఖర్చు చేయరాదని ఆజ్ఞలు జారీ చేసినాడు. చిన్న చిన్న నేరాలకు పాల్పడిన వారికి విధించే శిక్షలు సమాజానికి ఉపయోగపడాలని భావించి, గ్రామ పొలిమేర్లలో మొక్కలు నాటి సక్రమంగా నీళ్ళుపోస్తూ పెరిగినంత వరకు వాటి సంరక్షణ బాధ్యత నిర్వహించాలని 1792లో శాసనం చేశాడు. అన్ని రంగాలలో ప్రజల ఉన్నతికి, వారి సంక్షేమానికి వినూత్న చర్యలు చేపట్టారు. ప్రజా జీవనరంగంలో పలు విప్లవాత్మక మార్పులు చేశారు. ఆ కారణంగా ఏర్పడిన అనుకూల వాతావరణాన్ని ప్రస్తావిస్తూ ప్రముఖ చరిత్రకారుడు జేమ్స్మల్ తన (హిస్టరీ ఆఫ్ బ్రిటీష్ ఇండియా) లో భారతదేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలందరి కంటే టిప్పు రాజ్యంలోని ప్రజలు సంతోషంగా ఉన్నారు. పంటలు
బాగా పండుతున్నాయన్నారు. చేతి వృత్తి కళాకారులకు నిపుణులను రప్పించి శిక్షణ ఇప్పించాడు. నూతన తరహా సహకార బ్యాంకులను ఏర్పాటు చేశాడు. సంపన్న వర్గాల పెత్తనం తగ్గించేందుకు చర్యలు తీసుకొన్నాడు. తూనికలు-కొలతల వ్యవస్థను ఆధునీకరించాడు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి ఎగుమతులు చేపట్టాడు. నావికా వ్యాపారాన్ని వృద్ధి చేసి వర్తక-వాణిజ్య పారిశ్రామిక రంగాలలో ప్రభుత్వం పాత్రను అధికం చేస్తూ "ప్రభుత్వ వ్యాపార సంస్థను "స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్" ఏర్పాటు చేశాడు. వ్యవసాయ భూములకు నీటి పారుదల సౌకర్యం కల్పించేందుకు శ్రద్ధ వహించాడు. నాడు కావేరి నదిపై ఎక్కడైతే ప్రాజెక్టు కట్టాలని ఆయన ఉద్దేశించాడో, ఈనాడు "కృష్ణరాయసాగర్" అక్కడే నిర్మాణమైంది.
శాస్త్ర, సాంకేతిక రంగంలో కూడా టిప్పు సుల్తాన్ తన కాలానికి మించిన ఆవిష్కరణలు చేశాడు. ముఖ్యంగా సైనికరాకెట్ల విషయంలో రూపకల్పనలో ఆయన గొప్ప అద్భుతాలు సాధించాడు. ఆయన హయాలో రూపొందించబడిన కాంగ్రీవ్ రాకెట్లు ఆనాడు బ్రిటీష్ టెక్నాలజీని మించిపోయినాయి. యుద్ధ రంగంలోనేకాదు పారిశ్రామికంగా ఆయన అనేక విధాల పరిశోధనలు చేశాడు. మైసూరు పట్టుపరిశ్రమ ముందడగు వేసేందుకు కృషి చేశాడు. టిప్పు సుల్తాన్ తన తండ్రి హైదర్ అలీ నాయకత్వంలో 15వ ఏటనే యుద్ధరంగంలోకి దిగి యుద్ధ వ్యూహాల్లో రాటుదేలి 1782లో హైదర్ ఆలీ మరణం తరువాత ఆయన మైసూరు రాజ్యానికి సుల్తాన్ అయినాడు. నిజానికి హైదర్ అలీ రాజరిక వంశం నుంచి వచ్చినవాడు కాదు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి మైసూరు రాజు సైన్యంలో మెట్టుమెట్టు ఎదిగి చివరికి పాలకుడైనాడు. తన తండ్రిలాగే రాజ్యాన్ని విస్తరించే క్రమంలో టిప్పుసుల్తాన్.... విశ్వ ప్రయత్నాలు చేస్తున్న బ్రిటీష్ వారి తో మూడు యుద్ధాలు చేశాడు. చివరికి 1799లో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ సేనలు మైసూరు రాజధాని శ్రీరంగపట్టణం కోటను దిగ్బందం గావించినప్పుడు టిప్పుసుల్తాన్ కోటను రక్షించుకునే క్రమంలో యుద్ధరంగంలోనే 1799, మే 4 పొందాడు . బ్రిటిష్ సైన్యం నగర ప్రకారాలను పగులగొట్టి లోపలికి ప్రవేశిస్తుంటే టిప్పుకు సలహాదారుగా ఉన్న ఫ్రెంచ్ సైనికాధికారి ఆయనను రహస్య మార్గం గుండా తప్పించుకోవాలి అని సలహా ఇచ్చాడు. నక్కలాగా వందేళ్లు బతికే కన్నా పులిలా ఒక్క రోజు బతికితే చాలు" అని చెప్పి ఆయన యుద్ధంలో వీరమరణం పొందాడు.
బ్రిటీష్ సామ్రాజ్యవాద దురాక్రమణను వ్యతిరేకించినందుకు తొలితరం బ్రిటీష్ చరిత్రకారులు టిప్పుసుల్తాన్కు వ్యతిరేకంగా రాసిన రాతల వెనుక కూడా ఇప్పటి టిప్పు సుల్తాన్ వ్యతిరేకులకు ఒక ప్రయోజనం వుంది. టిప్పు సుల్తాన్ బ్రిటీష్ సామ్రాజ్యవాదులను వ్యతిరేకించినందుకే నాటి చరిత్రకారులైన కిర్క్ పాట్రిక్, విల్కిస్ వారు ఆయనకు వ్యతిరేకంగా లేనిపోనివి రాశారని తదుపరి చరిత్రకారులైన బ్రిట్బాంక్, మొహిబుల్ హాసన్, ఎఎస్ చెట్టి, ఇర్ఫాన్ హబీబ్ వంటి వారు తెలియజేశారు. నిజానికి టిప్పుకు వ్యతిరేకంగా వ్రాసిన కిరొ పాట్రిక్, విల్కిస్లు టిప్పు సుల్తాన్కు వ్యతిరేకంగా యుద్ధాల్లో బ్రిటీష్ తరపున పాల్గొన్నారని, వారిద్దరూ టిప్పుతో పోరాడిన లార్డ్ కార్న్ వాలిస్, రిచర్డ్ వెల్లెసీలకు అతి సన్నిహితులని ప్రజా చరిత్రకారిణి బ్రిట్బ్లింక్ రాశారు.టిప్పు సుల్తాన్ పాలనలో చేతి వృత్తి కళాకారులకు నిపుణులను రప్పించి శిక్షణ ఇప్పించాడు.
టిప్పు సుల్తాన్ 1782 నుండి తను చనిపోయే వరకు ఆయన తన రాజ్యంలో ఉన్న దేవాలయాలకు 34 అగ్రహారాలు ఇచ్చినట్లు రికార్డులున్నాయి. అనేక దేవాలయాలకు బంగారు, వెండి ఆభరణాలిచ్చాడు. టిప్పు సుల్తాన్ మరణ వార్త జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకొన్న టిప్పు సుల్తాన్ వీరాభిమాని మదనపల్లి రాజు ప్రపంచ జ్యుడిషియరీ రీఫార్మర్ శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న టిప్పు సుల్తాన్ జాతీయ, అంతర్జాతీయ విషయాలపై వ్యక్త పరిచిన అభిప్రాయాలనూ, దౌత్య వ్యూహాలనూ ఆయన శత్రువు డోవ్ టన్ లాంటి బ్రిటీష్ అధికారి సైతం ప్రశంసించకుండా ఉండలేకపోయాడు మసీదు-మందిరాల మధ్య ఎలాంటి తారతమ్యం చూపలేదు. మైసూరు రాజ్యంలోని అనేక ఆలయాలకు ప్రతి ఏడాది గ్రాంటులను, ప్రత్యేక నిధులను మంజూరు చేశాడు. ఈమేరకు టిప్పు సుల్తాన్ 156 ఫర్మానాలను జారీచేశాడు.
ఈస్టిండియా పాలకులతో పోరాడుతున్నా క్రైస్తవ మతాచార్యులను అమితంగా గౌరవించిన టిప్పు సుల్తాన్
ఫ్రెంచి విప్లవం తో యూరప్ లో వ్యాపించిన ఆధునిక లౌకిక భావజాలాన్ని భారతదేశం లో ప్రవేశ పెట్టడానికి ప్రయత్నించిన మొదటి పాలకుడు టిప్పు సుల్తాన్ టిప్పు సుల్తాన్ సైన్యంలోని 19 మంది సేనాపతుల్లో 10 మంది... 13 మంది మంత్రులలో ఏడుగురు హిందువులేనని ప్రఖ్యాత చరిత్ర కారుడు బీఎన్ పాండే పేర్కొన్నారు
టిప్పు సుల్తాన్ పారిశ్రామిక, వాణిజ్య రంగంలో తీసుకు వచ్చిన ఆధునిక పోకడలు, యుద్ధ సాంకేతిక రంగంలో ఆయన తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు మైసూరు రాజ్యాన్ని ఆనాడు భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యంత ఉన్నతమైన స్థానంలో నిలిపాయి టిప్పు సుల్తాన్ జాగీర్దారీ భూస్వామ్య వ్యవస్థను రద్దు చేశాడు
టిప్పు సుల్తాన్ మైసూరు రాజ్యంలోని వివిధ ప్రాంతాల్లోనే కాకుండా మస్కట్ (ప్రస్తుత ఒమన్ రాజధాని), జెడ్డా (సౌదీ నగరం), బస్రా (ఇరాక్ నగరం), పెగు (మ్యాన్మార్)లలో కూడా వాణిజ్య, పారిశ్రామిక కేంద్రాలు నెలకొల్పి అంతర్జాతీయ వాణిజ్యాన్ని అభివృద్ధి చేశాడు
1970లో ఆర్ఎస్ఎస్ ప్రచురించిన 'భారత భారతి' పుస్తకంలో కూడా టిపు సుల్తాన్ను కీర్తిస్తూ రాశారే గాని వ్యతిరేకంగా రాయలేదు.
ప్రజలు మోసాలకు గురికాకుండా తూనికలు కొలతల వ్యవస్థను ఆధునీకరించాడు.
టిప్పు సుల్తాన్ తన రాజ్యంలో మద్యపానం, వ్యభిచారాలను చాలా కఠినంగా నిషేధించాడు. గంజాయి వినియోగాన్నీ, సాగునూ నిషేధించాడు.
18వ శతాబ్దం చివరిలో యూరప్లోనే బ్రిటన్లో అత్యధిక జీవన ప్రమాణాలు, అత్యధిక నిజ వేతనాలు ఉండేవి. కానీ టిప్పు సుల్తాన్ హయాంలో మైసూర్ ప్రజల నిజవేతనాలు బ్రిటిన్ ను మించిపోయాయి. ఆ రోజున భారత దేశంలో (1990 అంతర్జాతీయ డాలరు ప్రకారం) సగటు జీవన వ్యవయం 400 డాలర్లు కాగా 1820లో నెదర్లాండ్స్లో 1,838 డాలర్లు, బ్రిటన్లో1,706 డాలర్లు ఉండేది. మైసూర్లో 2,000 డాలర్లు ఉండేది
సైనిక దళాల ప్రయాణం కోసం పెద్ద ఎత్తున రోడ్డు నిర్మాణాలు చేపట్టాడు. చామరాజ్ పేట లోని కోటె వెంకటరమణ దేవాలయాన్ని టిప్పు సుల్తాన్ తరచూ దేవాలయాన్ని సందర్శించేవారు క్రూరమైన దుర్మార్గ%శీ% గా అభం శుభం తెలియని పసి బాలికలను మహిళలను అనునిత్యం దారుణంగా అత్యాచారంచేసే దేవదాసీ పద్ధతి ని మహనీయుడు మహిళా పక్షపాతి టిప్పు సుల్తాన్ రద్దు చేసి అలాంటి దుర్మార్గులను కఠినం గా శిక్షంచాడు
టిప్పు సమర్థుడైన జనరల్ మరియు పరిపాలకుడు, మరియు, ముస్లిం అయినప్పటికీ, అతను తన హిందూ ప్రజల పట్ల విధేయతను నిలుపుకున్నాడు. అతను తన శత్రువుల పట్ల క్రూరంగా ప్రవర్తించాడు
టిప్పు సుల్తాన్ వీరమరణం పొందిన రోజు అద్భుతమైన టిప్పు లైబ్రరీ కూడా చెక్కుచెదరలేదు. చరిత్ర, సైన్స్, మతానికి సంబంధించి అరబిక్, పర్షియన్, ఉర్దూ హిందీ భాషల్లో 2000కు పైగా పుస్తకాలు అందులో ఉన్నాయి.
చరిత్ర ప్రకారం కేరళలో నాడ, నయ్యర్, తియ్యర్ ఇతర శూద్ర మహిళలు తమ శరీరం నిండుగా బట్టలు వేసుకోవడాన్ని నంబూద్రీలు నిషేధించి, అర్ధనగ్న సంప్రదాయాన్ని బలవంతంగా అమలు చేసారు. నాయర్ సామాజిక వర్గానికి చెందిన యువతి రవిక వేసుకుని శ్రీ పూర్ణత్రయీ గుడికి వెళితే ఆగ్రహించి ఆమె రవికను చించేసిన క్రూరమైన కాలమది.ఇలాంటి క్రూర మైన విధానాలను టిప్పు సుల్తాన్ వ్యతిరేకించి నిర్మూలన చేశాడు ( %చీ. ఝఝుంఱఝుఅ, ా ంశీఎఝుశ్రీ ఫ్తుఙఅఅశీఏఎ శీట ×అఎఝు% బ్రిటిష్ వారి ముందు నిలబడ్డ ఒకే ఒక్క ప్రత్యర్థి టిప్పు. ఆయన కన్నా పెద్ద ప్రత్యర్థి బ్రిటీష్ వాళ్లకు లేరు. ఆయన తరువాత యుద్ధవిద్యలో బ్రిటిష్ వారిని సవాలు చేసేవారే లేకపోయారు" అని మేజర్ అలెగ్జాండర్ అలెన్ తన 'అన్ అకౌంట్ ఆఫ్ ద క్యాంపెయిన్ ఇన్ మైసూర్' పుస్తకంలో వివరించారు.
"టిప్పు ఓటమి తరువాత, తూర్పు సామ్రాజ్యం మొత్తం మన కాళ్ళ మీద పడింది" అని పీటర్ ఓబెర్ అనే ఆంగ్ల జర్నలిస్ట్ తన పుస్తకం, రైజ్ అండ్ ప్రోగ్రెస్ ఆఫ్ బ్రిటిష్ పవర్ ఇన్ ఇండియాలో రాశారు.
టిప్పు సుల్తాన్,అగ్రవర్ణాలకు కానుకలు భారీగా భూములు, నిధులను కేటాయించటాన్ని వ్యతిరేకించి ఆ డబ్బును ఇబ్బందుల్లో ఉన్న ప్రజల సంక్షేమం కోసం ఖర్చు పెట్టారు. కులం, మతం పేరిట ఎన్నడూ వివక్ష ప్రదర్శించని గొప్ప మానవతావాదివెయ్యికిపైగా శూద్ర అమ్మాయిలు కాలికట్ రాజు సమూతిరి అంతఃపురంలో అర్ధనగ్నంగా పనిచేసేవారు. టిప్పు సుల్తాన్ కాలికట్ పై దండయాత్రతో సమూతిరికి బుద్ధి చెప్పికొరడా దెబ్బలు కొట్టి, వేలాదిమంది అర్ధనగ్న మహిళలను ఆ చెరనుండి స్వేచ్ఛనిచ్చారు. నైతిక హక్కులకు రక్షణగా నిలిచారు. నిండుగా బట్టలు వేసుకోమని చెప్పారు.
కొంతమంది అపోహలకు మతోన్మాదుల అబద్ధపు ప్రచారాలకు నిలదీస్తూ ముస్లిం ప్రభుత్వమని మీకెవరు చెప్పారంటూ టిప్పు సుల్తాన్ తరచూ ప్రశ్నించేవారు. మైసూరు జిల్లాలోని కాలలే గ్రామంలోని లక్ష్మీకాంత అనే గుడికి నాలుగు వెండి గిన్నెలను ఇతర బహుమానాలను బహూకరించి మతసామరస్యాన్ని చాటుకున్నారని ఎన్నోచారిత్రి క ఆధారాలుఉన్నాయి (%దీ.ాా.ఝశ్రీ౯ఝుతీవ,
%టిప్పు సుల్తాన్ రైతు ల బాధలను పరిశీలన చేసి వ్యవసాయ రంగమే దేశానికి ఆయువుపట్టని చెబుతూ దూరదృష్టితో కావేరి నదిపై ఆనకట్ట నిర్మించాలనే ముందుచూపును ప్రదర్శించారు. ఈ వివరాలు కృష్ణరాజసాగర్ డ్యాం గేట్లపై లిఖించటం ఇప్పటికీ మనం చూడవచ్చు.
అందువల్ల దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి హిందూ, ముస్లిం మధ్య చిచ్చు పెట్టడానికి కొన్ని శక్తులు చరిత్రను వక్రీకరిస్తున్న చర్యల్లో భాగమే టిప్పు సుల్తాన్కు వ్యతిరేక ప్రచారం. కనీసం ఇప్పటికైనా టిప్పు సుల్తాన్ వ్యతిరేకులు చరిత్రను వక్రీకరించడం మాని దేశాభివృద్ధి కోసం వందల సంవత్సరాల క్రితమే ఎన్నో సంస్కరణలు, సంక్షేమం కోసం పాటుపడిన టిప్పు సుల్తాన్ వంటి యోధుని గురించి తప్పుడు ప్రచారాలు మానుకో వాలని, వారి వైఖరిలో మార్పు రావాలని కోరుకొంటున్నాము.

# వరలక్ష్మీవ్రతం ఆచరణ..సకల సంపదల హేతువు

తిరుమల,ఆగస్ట్14 )

: భారతీయ సంప్రదాయంలో వరలక్ష్మి వ్రతానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం ఆచరించి లక్ష్మీదేవిని పూర్తి ఆచార వ్యవహారాలతో పూజిస్తారు. వరలక్ష్మి వ్రతం శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచరిస్తారు. మహిళలు ప్రత్యేకంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. తమ మాంగల్యం పటిష్టంగా ఉండాలి, అష్టయిష్వర్యాలు దక్కాలని కోరుకుంటూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇలా శుక్రవారం రోజున లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేస్తారు. అలాగే ఆనందం, శాంతి ఉండాలంటూ ఉపవాసం పాటిస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. మహిళలు తమ కుటుంబ జీవితం సంతోషంగా ఉండాలంటూ చేసే ఈ వరలక్ష్మి వ్రతం రోజున ఈ చర్యలను అనుసరించండి. వీటిని చేయడం వలన ఇంట్లో ఎప్పుడూ ఐశ్వయర్యం తాండవిస్తుందని నమ్మిక. పంచాంగం ప్రకారం శ్రావణ శుక్రవారం ఆగస్టు 16వ తేదీన వస్తోంది. ఈ రోజున వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ఐశ్వర్యానికి దేవత అయిన లక్ష్మి దేవి పసుపు కొమ్ములను ఇష్టపడుతుందని నమ్ముతారు. అటువంటి పరిస్థితిలో వరలక్ష్మి వ్రతం రోజున ఉదయం స్నానం చేసి లక్ష్మి దేవిని పూజించి, లక్ష్మి దేవి పాదాల వద్ద 11 పసుపు కొమ్ములను సమర్పిస్తారు. కలశం స్థాపించిపూజ నిర్వహిస్తారు. కొంత సమయం తరువాత గవ్వలను ఎర్రటి గుడ్డలో కట్టి, వాటిని అల్మారాలో లేదా భద్రంగా ఉంచండి. ఈ పరిహారాన్ని చేయడం వల్ల సంతోషం, ఐశ్వర్యం, సంపదలు పెరుగుతాయని నమ్ముతారు. ఎవరైనా జీవితంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లయితే వరలక్ష్మి వ్రతం రోజున లక్ష్మీదేవిని పూజించండని సలహా ఇస్తారు. ఈ సమయంలో, జీవితంలో ఆనందం, శాంతి కోసం ప్రార్థించడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమై ఆర్థికంగా లాభపడే అవకాశాలు ఉన్నాయని నమ్ముతారు. అప్పుల బాధ నుంచి బయటపడేందుకు వరలక్ష్మి వ్రతం రోజున తీసుకునే చర్యలు మేలు చేస్తాయి. ఈ రోజున లక్ష్మీదేవిని, విష్ణుమూర్తిని నియమ నిష్టలతో పూజించి, లక్ష్మి దేవికి బియ్యం, బెల్లంతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెడతారు. ఇలా పూజించడం ద్వారా సాధకుడు రుణ విముక్తి పొందుతాడని నమ్ముతారు. వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించి లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సంతానం, ఐశ్వర్యం కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. వరలక్ష్మి ఉపవాసం ఉండాలంటే ఉదయాన్నే శుభ సమయంలో ఇంట్లో శ్రీ యంత్రాన్ని ప్రతిష్టించి పూజలో పాల్గొంటారు.వరలక్ష్మి వ్రతం రోజున ముత్తయిదువులకు తాంబూలాలు ఇస్తారు. దీంతో ఆ ఇంట్లో ప్రజల కోరికలన్నీ నెరవేరి సుఖ సంతోషాలు నెలకొంటాయని విశ్వసిస్తారు.



Truth of News సూర్య http://www.suryavastavam.in వాస్తవం

# సంపాదకీయం

## ఎర్రకోట హామీలకు రెక్కలురావాలి !

ఏటా స్వాతంత్ర్య దినోత్సవాన నేతలు గత స్మృతులను తలచుకుని....తమ ప్రభుత్వం బ్రహ్మాండంగా చేస్తున్నదని అందమైన మాటలు చెప్పడం చూస్తున్నాం. స్వాతంత్ర్య వేడుకల్లో ఆనాటి నేతలను స్మరించు కుంటున్నామే తప్ప వారి ఆశయాలను అమలు చేయడం లేదు. ఎర్రకోట వేదికగా ఏటా అందమైన అబద్దాల తో ప్రజలను వంచిస్తున్నారు. అందుకే దాదాపు 77 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది చూడాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన నేతలు సైతం వారి గొంతు కోసేందుకు వెనకాడడం లేదు. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ఓ కుటుంబం రాజభోగా లు అనుభవించింది. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేదు. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు ప్రజల చమురు వదిలిస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే లేదా కొనుక్కునే పరిస్థితులు లేకుండా చేశారు. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝుళిపిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. డబ్బులు రాబట్టడమే లక్ష్యంగా కాబూలీవాలాను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తలపిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. 15 వేల కోట్లు ఖర్చు పెట్టి పెళ్ళి చేసిన అంబానీ ఆస్తి, కనీసం పెళ్ళి చేసే ఆర్థిక స్థోమత లేక దాతలు ఇచ్చే ఉచిత తాళి కోసం ఎదురుచూసే పేదవాని ఆస్తి కలిపి సగటు ఆదాయాన్ని లెక్కిస్తారు. అంబానీ ఆస్తి నుండి పేదవానికి నయా పైసా రాకపోయినా, సగటు లెక్కల్లో మాత్రం ఇద్దరి ఆస్తి సమానమౌతుంది. ఇదే ఇంతకాలం మనం చేస్తున్న జిమ్మిక్కు లెక్కలు. పేదవాడికి ఇంకా ఉచిత బియ్యం సరఫరా చేయడమంటేనే పేదలు పేదలుగానే ఉన్నారని అర్థం చేసుకోవాలి. ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసా యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. మోడీ పాలనలో కేంద్ర ప్రభుత్వ అప్పు రూ. 82 లక్షల కోట్లకు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి మరో రూ. 12 లక్షల కోట్లు అప్పు చేయడానికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టారు. ఇలాంటి విధానాలు అవలంబించినంత కాలం దేశం వికసితం కాదు. అది సాధ్యంకాదు. ఇవన్నీ పాలకులకు తెలుసు. అందుకే అందమైన తీయటి మాటలతో ప్రజలను ఇంకా భ్రమల్లో ముంచుతున్నారు. ఏటా ఎర్రకోట సాక్షిగా అబద్దాలు చెబుతున్నారు. అభూత కల్పనలు సృష్టిస్తున్నారు. చిత్తశుద్ధితో, నిజాయితీగా, దీక్షతో పనిచేస్తే భారత్ లాంటి దేశం అభివృద్ధికి ఓ ఐదు, పదేళ్ల సమయం చాలు. ఈ లక్ష్యం ఉన్న నేతలు వచ్చినప్పుడే దేశం పురోగమిస్తుంది. మాటల గారడీలు చేసేవారితో ఇది సాధ్యం కాదు.

## కేజ్రీవాల్‌కు మరోమారు షాక్

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సూర్యవాస్తవం): అరవింద్ కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. సీబీఐ అరెస్ట్ వ్యవహారంలో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 23కి వాయిదా వేసింది. ఇదే సమయంలో సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అరవింద్ కేజ్రీవాల్ సీబీఐ తనను అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్ వేశారు. దీంతో పాటు సీబీఐ అరెస్ట్‌ని ఢిల్లీ హైకోర్టు సమర్థించడాన్ని సవాల్ చేస్తూ మరో పిటిషన్ వేశారు. లిక్కర్ స్కామ్‌లో అవినీతి జరిగిందన్న సీబీఐ ఆరోపణల్ని వ్యతిరేకించారు. అయితే..ఈ పిటిషన్‌ల ఆధారంగా సుప్రీంకోర్టు అఃఎకి నోటీసులిచ్చింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. 'ప్రస్తుతానికి బెయిల్ ఇవ్వలేం. నోటీసులు మాత్రమే ఇవ్వగలం' అని స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాకి ఇటీవలే బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు. ఆ తరవాత రెండు రోజులకే అరవింద్ కేజ్రీవాల్ ఈ పిటిషన్ వేశారు. సీబీఐ, ఈడీ విచారణను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ కావాలని కోరారు. అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు ఇదే వ్యవహారంపై విచారణ జరిపింది. సీబీఐ అరెస్ట్‌ని అక్రమమని కేజ్రీవాల్ వాదించినప్పటికీ కోర్టు ఆ వ్యాఖ్యల్ని సమర్థించలేదు. ఈ అరెస్ట్ అనైతికం కాదని తేల్చి చెప్పింది. పక్కా సాక్ష్యాధారాలున్నప్పుడు అక్రమం అని ఎలా అంటామని ప్రశ్నించింది. ఆగస్టు 5వ తేదీన ఈ తీర్పునిచ్చింది. ఆ తరవాతే కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు.

ఇప్పటికే అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టుకి కీలక విషయాలు వెల్లడించారు. తనను విచారణ పేరుతో వేధిస్తున్నారని ఆరోపించారు. అయితే...ఈ ఆరోపణల్ని సీబీఐ, ఈడీ కొట్టిపారేశాయి. ఈడీ అధికారులు లిక్కర్ స్కామ్ కేసుని విచారించి కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేశారు. ఆ తరవాత సీబీఐ కూడా రంగంలోకి దిగింది. పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. కేజ్రీవాల్ అవినీకితి పాల్పడ్డారనడానికి తమ వద్ద సాక్ష్యాధారాలున్నాయని తేల్చి చెప్పింది. అంతకు ముందు ఈడీ కూడా ఇదే వాదన వినిపించింది. ఈ స్కామ్‌లో ప్రధాన సూత్రధారి కేజ్రీవాలేనని స్పష్టం చేసింది.

## ఖనిజ సంపదపై రాయల్టీ వాపస్ చేయాలి



**మొదటిపేజీ తరువాయి..**

కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే.. వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించొద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు తీర్పు తేల్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లాయి. ఆ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8-1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే, ఈ తీర్పును 1989 నుంచి వర్తింపజేయాలని.. గనులు, ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విధించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వ రంగ కంపెనీలే రూ. 70,000 కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)లకు తీరని దెబ్బ అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక.. ఖజానా ఖాళీ అయి, పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు. తీర్పును గత నెల 25వ తేదీ నుంచి వర్తింపజేయాలని కేంద్రం అభ్యర్థించింది.దీనిపై ఇటీవల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా కేంద్రం అభ్యర్థనను తిరస్కరిస్తూ తాజా ఉత్తర్వులు వెలువరించింది. ఈ తీర్పుతో ఒడిశా, ఝార్ఖండ్, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.తమ భూభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైనింగ్ కంపెనీలపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు సుంకాలు వసూలు చేయవచ్చు.

## అగ్రిగోల్డ్ భూములు కాజేసి అమ్మకాలా?

**మొదటిపేజీ తరువాయి..**

ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న తమ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని అగ్రిగోల్డ్ ఫిర్యాదు మేరకే విచారించి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు మంత్రిగా ఉన్న జోగి రమేశ్ అధికార దుర్వినియోగంతో చట్ట వ్యతిరేకంగా భూములు కొని విక్రయించారని మంత్రి పార్థసారథి ఆరోపించారు. జగన్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా అగ్రిగోల్డ్ ఆస్తులు సొంతం చేసుకోవాలని ప్రయత్నించిందని దుయ్యబట్టారు. అగ్రిగోల్డ్ వ్యవహారానికి కులం, మతం, రాజకీయ రంగు పులమాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మొదటి నుంచి రాజకీయ కక్షసాధింపు నిర్ణయాలు తీసుకోవద్దని చెప్తున్నారని తెలిపారు. పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఆనాడు జగన్ కక్షపూరితంగా రద్దు చేయించారని మంత్రి మండిపడ్డారు. అగ్రిగోల్డ్ భూములను అక్రమంగా చేజిక్కించుకుని రాజకీయ కక్ష్యలతోనే తన కుమారుడు రాజీవ్‌ను అరెస్టు చేశారంటూ మాజీ మంత్రి జోగి రమేశ్ మాట్లాడడం అవివేకానికి నిదర్శనమని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలోనే అతణ్ని అరెస్టు చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. కక్ష్య సాధింపు చర్యలు అనేవి ఎన్డీయే ప్రభుత్వంలో ఉండవని ఆయన తేల్చి చెప్పారు. అగ్రిగోల్డ్ భూమిని చట్ట వ్యతిరేకంగా కొనుగోలు చేసినందునే జోగి రాజీవ్ అరెస్టు జరిగిందని మంత్రి పార్థసారథి చెప్పారు. ఈడీ అటాచ్మెంట్‌లో ఉన్న భూములు కొనుగోలు చేయటం ఎంత వరకు సబబో జోగి రమేశ్ చెప్పాలని మంత్రి అన్నారు. సర్వే నంబర్లు ఎందుకు మార్పులు చేశారో ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టు చేశారంటూ వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారని పార్థసారథి మండిపడ్డారు. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసి తప్పును కప్పిపుచ్చుకోవాలని చూసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఇదిలావుంటే గౌడ, బీసీ అని చెప్పుకునే కనీస అర్హత వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌కు లేదని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. అగ్రిగోల్డ్ భూముల అక్రమ కొనుగోలు వ్యవహారంలో తన కుమారుడు జోగి రాజీవ్ అరెస్టు కావడంతో జోగి రమేశ్ కుల ప్రస్తావనను తెరపైకి తెస్తున్నారని ఆమె మండిపడ్డారు. తాను బలహీన వర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే తన కుటుంబంపై దాడులు చేసి అక్రమ అరెస్టు చేశారంటూ ఆయన మాట్లాడడం సబబు కాదని ఎమ్మెల్సీ అన్నారు. జోగి అక్రమాలు బయటపడడంతో కులం రంగు పులిమి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో రాజీవ్ పూర్తి సాక్ష్యాధారాలతో సహా దొరికిపోయాడని ఎమ్మెల్సీ అనురాధ వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మీరు చేసిన దాడులు, అక్రమాలు ఎవ్వరూ మర్చిపోలేదంటూ ఆమె చెప్పుకొచ్చారు. అధికారమదంతో పెనమలూరులో పెన్షన్ డబ్బుల కోసం వృద్ధురాలిని ఎండలో నిలబెట్టి ఆమె ప్రాణాలు పోవడానికి కారణమయ్యావని జోగిపై మండిపడ్డారు. ఆ నెపాన్ని అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు మీదకి నెట్టాలని చూశావంటూ అతనిపై మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో తన అక్కను వదిలి పెట్టాలంటూ వేడుకున్న బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను అత్యంత కిరాతకంగా చంపినప్పుడు ఎందుకు నోరు మెదపలేదంటూ జోగి రమేశ్‌పై అనురాధ నిప్పులు చెరిగారు. మీరు చేసిన పాపాలు, అక్రమాలు, అడ్డగోలు వ్యవహారాలు అన్నింటికీ శిక్ష తప్పదని ఆమె హెచ్చరించారు. వైసీపీ అధికారంలో ఉండగా అడ్డగోలు వ్యవహారాలు చేసి ఇప్పుడు అవి సాక్ష్యాధారాలతో సహా బయటపడుతుంటే అక్రమ అరెస్టు చేశారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. మీ కుమారుడు అరెస్టుకు కులం రంగు పులిమి రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు.




## పంద్రాగస్ట్ వేడుకలకు ఎర్రకోట సిద్ధం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సుమారు 45 మంది 'లఖ్‌పతీ దీదీలు', 30 మంది 'డ్రోన్ దీదీల'ను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఇదిలావుంటే స్వాతంత్య్ర దినోత్సవం వేళ.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా దేశ రాజధాని దిల్లీలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాల్లో తనిఖీలు తీవ్రమయ్యాయి. దీంతో దిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో అడ్వైజరీ జారీచేసింది. 'స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విమానాశ్రయంలో భద్రతతో పాటు సంబంధిత తనిఖీలు ఎక్కువగా ఉంటాయి. ఎలాంటి అవాంతరాలు లేకుండా అవసరమైన భద్రతా తనిఖీలు పూర్తి చేసేందుకు తగిన సమయం కేటాయించాలని ప్రయాణికులను కోరుతున్నాం' అని ఇండిగో పేర్కొంది. మరోవైపు ప్రయాణికులతో రద్దీగా ఉన్న ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫొటోలు, వీడియోలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఇక ఈ తనిఖీలతో ప్రయాణికులు గందరగోళానికి గురయ్యారు. దీనిపై ముందుగా ఎలాంటి సమాచారం లేదని పోస్టులు పెడుతున్నారు.

తాను కూడా ఈ రద్దీలో చిక్కుకు పోయినట్లు ఎడల్‌వీస్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా వెల్లడించారు. సిబ్బంది సహకారంతో సమయానికే విమానం ఎక్కినట్లు తెలిపారు. ప్రయాణికుల ఆందోళన వేళ.. దిల్లీ విమానాశ్రయం స్పందించింది. ఆగస్టు 15 వేళ అదనపు తనిఖీల వల్లే అధిక సమయం పడుతోందని తెలిపింది. ప్రయాణికుల బాధ అర్థమవుతోందని, అసౌకర్యానికి చింతిస్తున్నామని వెల్లడించింది. దేశ రాజధాని ఢిల్లీలో భద్రతాధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎర్రకోటపై నుంచి ప్రధాని జెండా ఎగురేసి ప్రసంగించనున్నారు. దీంతో భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉగ్ర హెచ్చరికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేశారు. జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ వచ్చని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కేవలం ఆగస్టు 15 నాడే ఈ దాడి జరుగుతుందని చెప్పలేమని, పంద్రాగస్టు వేడుకల సందర్భంగా భద్రత పటిష్టంగా ఉండటంతో రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదుల సంభాషణలను నిఘా వర్గాలు వినడంతో ఈ విషయం బయటపడింది. ఇప్పటికే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ పంజాబ్‌లోని గ్యాంగ్‌స్టర్లు, అతివాదులు, ఉగ్రవాదులతో స్థానికంగా జరిగే స్వాతంత్య్ర వేడుకలు, అమర్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగించేలా పథకాన్ని రచిస్తున్నట్లు కూడా భద్రతా వర్గాల చెబుతున్నాయి. ఇటీవల పరిణామాలను చూస్తే కథువా, దోడా, ఉధంపూర్, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్ర కదలికలున్నట్లు భద్రతా బలగాలు చెబుతున్నాయి. కాగా జమ్మూలోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. అత్యాధునిక ఎం4 రైఫిల్‌ను స్వాధీనం చేసుకొన్నాయి. వీటితోపాటు మూడు బ్యాక్‌ప్యాక్ బ్యాగ్‌లను ఆ ప్రాంతంలో గుర్తించారు. మంగళవారం రాత్రి ఇక్కడి అక్రా అటవీ ప్రాంతంలోని నదీ పరీవాహక ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య ఎన్‌కౌంటర్ మొదలైంది. అమెరికా తయారీ ఎం4 కార్బైన్‌ను ఇటీవల కాలంలో ఉగ్రవాదులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. నాటో దళాలు వాడే ఎం16ఏ2కు ఇది తేలికపాటి రకం. 2.5 కేజీల బరువు ఉంటుంది. పొట్టి బ్యారెల్‌తో వేగంగా కదలడానికి అనువైంది. 2021లో అఫ్గానిస్థాన్ నుంచి అమెరికా దళాలు బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను వదిలి వెళ్లిపోయారు. వాటిని పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థలైన లష్కరే, జైషేలు తాలిబన్ల నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అవి గత కొంత కాలంగా మెల్లమెల్లగా పాక్ నుంచి కశ్మీర్‌లోకి చేరుతున్నాయి.



## తెలుగుదేశం పార్టీ నేత దారుణ హత్య

**మొదటిపేజీ తరువాయి..**

జరిగిన ప్రాంతాన్ని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసులు పరిశీలించారు. గ్రామం ప్రశాంతంగా ఉంటుందని... పార్టీలు వేరైనా గ్రామస్థులందరూ కలిసి మెలసి ఉంటారన్నారు డీఎస్పీ. చనిపోయిన వ్యక్తికి రాజకీయంగా కానీ.... వ్యక్తిగతంగా కానీ శత్రువులెవరూ లేరన్నారు... హత్యకు గల కారణాలపై డీఎస్పీ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నామన్నారు .

**శ్రీనివాసులు హత్యను తీవ్రంగా ఖండించిన నారా లోకేష్ ....**

హొసూరు టీడీపీ మాజీ సర్పంచ్ వాకిటి శ్రీనివాసులును వైసిపి మూకలు దారుణంగా హత్య చేయడాన్ని నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో టీడీపీ తరఫున కీలకంగా పనిచేశాడనే కక్షతో శ్రీనివాసులు కళ్ళల్లోకి కారం కొట్టి కిరాతకంగా హతమార్చారనీ తెలిపారు.ప్రజాక్షేత్రంలో తిరస్కారానికి గురైనప్పటికీ జగన్ అండ్ కో తమ పాత పంథా మార్చుకోకుండా ఇటువంటి దురాగతాలకు పాల్పడుతున్నారన్నారు. తెలుగుదేశం శ్రేణుల సహనాన్ని చేతగానితనంగా భావిస్తూ, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై ప్రజా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందనీ వైసీపీ మూకల చేతిలో బలైన శ్రీనివాసులు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందన్నారు

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

**మొదటిపేజీ తరువాయి..**

హతమయ్యారని సమాచారం. శివగఢ్-అస్సార్ బెల్ట్‌లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ ప్రాంతంలో రక్తపు మరకలు ఉండడంతో కాల్పుల్లో ఓ ఉగ్రవాది గాయపడి ఉండొచ్చని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి భద్రతా బలగాలు ఒక ఎం4 కార్బైన్, మూడు బ్యాగులను స్వాధీనం చేసుకున్నాయని వర్గాలు తెలిపాయి. ఉధంపూర్ జిల్లాలోని పట్నీతోప్ ప్రాంతానికి సమీపంలోని అకర్ అడవుల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు భావిస్తున్నామని, ఈ ప్రాంతాల్లో భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారని ఆయన చెప్పారు. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది.. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ఉన్న ఒక ఉన్నత స్థాయి సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహిస్తున్నారు. దోడా జిల్లాలోని అస్సార్ ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభం కావడం గమనార్హం. భారత సైన్యం ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ అస్సార్ అని పేరు పెట్టింది. మంగళవారం తెల్లవారుజామున, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో వరుసగా నాలుగో రోజు కూడా ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగాయి. మంగళవారం తెల్లవారుజామున అహ్లాన్ గగర్మండు అటవీప్రాంతంలో కొన్ని అనుమానాస్పద కార్యకలాపాలను సెర్చ్ పార్టీలు గమనించి, వారి ఆచూకీ కోసం కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. అటవీ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదులను ఏరివేసేందుకు అదనపు భద్రతా సిబ్బంది సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. కాశ్మీర్ జోన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వీకే బిర్ది విలేకరులతో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో యాంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. ఆగస్ట్ 10న అనంత్‌నాగ్‌లో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందగా, కోకెర్‌నాగ్ బెల్ట్‌లోని అహ్లాన్ గగర్‌మండు అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి భారీ సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించబడింది.

## ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని

**మొదటిపేజీ తరువాయి..**



జూన్‌లో రిటైరయ్యారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ పదవిలో హరీశ్ పర్వతనేని నియామకం అనివార్యమైందని స్పష్టం చేసింది. మరికొద్ది రోజుల్లో ఆయన తన పదవి బాధ్యతలు చేపడతారని వివరించింది. ప్రస్తుతం హరీశ్ పర్వతనేని జర్మనీలో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపింది. 1990, ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారి హరీశ్ పర్వతనేని. 2021, నవంబర్ 6న జర్మనీలో భారత రాయబారిగా ఆయన నియమితులయ్యారు. అంతకుముందు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ఆర్థిక సంబంధాల విభాగంలో అదనపు కార్యదర్శిగా విధులు నిర్వహించారు. గత మూడు దశాబ్దాల పాటు పలు ద్వైపాక్షిక ఆర్థిక వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించారు. అలాగే జీ 20, జీ 7, బ్రిక్స్, ఐబీఎస్ఏలో సైతం ఆయన ముఖ్య భూమిక పోషించారు. తూర్పు ఆసియాతోపాటు విదేశీ ప్రచార విభాగాల్లో కూడా పని చేశారు. బారత ఉప రాష్ట్రపతికి ఓఎస్‌డీగా, సంయుక్త కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. వివిధ దేశాల్లోని భారత రాయబార కార్యాలయంలో సైతం ఆయన వివిధ హోదాల్లో పని చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంగా హరీశ్ పర్వతనేని గోల్డ్ మెడల్ అందుకున్నారు. అనంతరం కోల్‌కతాలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. పర్వతనేని నందితను హరీశ్ వివాహం చేసుకున్నారు. యునైటెడ్ నేషన్స్‌లో భారత శాశ్వత ప్రతినిధిగా పని చేసిన రుచిర కాంబోజ్.. ఈ ఏడాది జూన్ 1వ తేదీన రిటైరయ్యారు. ఆ పదవిని చేపట్టిన తొలి భారతీయురాలిగా ఆమె ఖ్యాతిని ఆర్జించారు. 1987లో సివిల్స్‌లో టాపర్‌గా రుచిర కాంబోజ్ నిలిచారు. ఉద్యోగ పదవి విరమణ వేళ.. ఎక్స్ వేదికగా స్పందించిన సంగతి తెలిసిందే.

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in



# అన్నమయ్య ప్రాజెక్టు ని తిరిగి నిర్మిస్తాము

## ఆయకట్టు రైతులకు దిగువ ప్రాంతాలకు నీరందిస్తాం : సుగవాసి బాలసుబ్రమణ్యం

రాజంపేట సూర్య వాస్తవం
అన్నమయ్య ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచి ఆయకట్టు రైతులకు, దిగువ ప్రాంతాలైన నందలూరు, రాజంపేట, పెనగలూరు, పుల్లంపేట మండలాల్లోని రైతులకు నీరు అందించి నా ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. బుధవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచేందుకు ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. రాజంపే టలో గెలుపు ఓటములను పక్కన పెడితే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాజంపేటను జిల్లా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు, మెడికల్ కాలేజ్ ని తీసుకొచ్చేందుకు ఎన్నికల్లో నియోజవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. జిల్లా కంటే ముందుగా రాజంపేట ప్రాంతాన్ని శస్యశ్యామలం చేయాలంటే తాగునీరు సాగునీరు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఇందుకోసం ముందుగా అన్నమయ్య ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచి రైతులకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని



తెలిపారు. గతంలో అన్నమయ్య ప్రాజెక్టు 2.2 టీఎంసీల సామర్థ్యం ఉండేదన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు క్యాచ్మెంట్ ఏరియా 2.85 చదరపు కిలోమీటర్లు మాత్రమే ఉందని చెప్పారు. ప్రాజెక్టు రెండు వేల ఒకటి సంవత్సరంలో పూర్తి చేశారని పేర్కొన్నారు. తర్వాత 20 సంవత్సరాలు ప్రాజెక్టు పని చేసిందని మూడు సంవత్సరాలకు ఒకసారి ప్రాజెక్టు నిండేదని వివరించారు. దిగువ ప్రాంతాలైన నందలూరు రాజంపేట పెనగలూరు మండలాలకు చెందిన వారు కొంత అసంతృప్తి చెందే వారన్నారు. ప్రాజెక్టు కట్టడం వల్ల తమ పొలాలు ఎండిపోయాయని తమకు భూగర్భ జరాలు అడుగంటుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేసే వారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కేంద్రంలో టిడిపికి ఎంపీల సంఖ్య ఎక్కువగా ఉంది కాబట్టి మనం ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు వీలవుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో అన్నమయ్య ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచి పునర్ నిర్మించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, యద్దల విజయసాగర్, రాజంపేట మండల టిడిపి అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, నాగ సుధాకర్ రెడ్డి, టి డి పి లీగల్ సెల్ న్యాయవాది లక్ష్మీనారాయణ, తెలుగుదేశం నాయకులు ఎం ఎల్ నారాయణ, చల్లా సుధాకర్ బాబు, భాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, సంజీవరావు, మంటపంపల్లి ఎంపీటీసీ సభ్యులు భాష, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి శ్రీనివాసులు హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

## – క్రాంతి నాయుడు, పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

పత్తికొండ (సూర్య వాస్తవం):
పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ తరుపున శ్రీనివాసులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ తెలిపారుపత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి క్రాంతి నాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రశాంతంగా ఉన్న పత్తికొండ నియోజకవర్గంలో హత్య రాజకీయాలు ప్రజలను ఎంతో ఆందోళనకు గురి చేస్తున్నాయి. నియోజకవర్గంలో శాంతిభద్రతలు కరువయ్యాయనీ తెలిపారు.... కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో అయినా నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అని ప్రజలు ఆశిస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు ఎంతో విచారణకు గురిచేస్తున్నాయన్నారు. ఎన్నికలు ముగిశాక అధికార పార్టీ వారి మీద దాడులు జరిగితే ఇలాంటి సంఘటనలు గ్రూప్ రాజకీయాలు, హత్యరాజకీయాలకు మరింత దారి తీస్తాయన్నారు. పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి ఫ్యాక్షన్ ను నిర్మూలించడానికి ప్రయత్నం చేయాలని ఈ విషయాలను డీజీపీ, జిల్లా ఎస్పి దృష్టికి కూడా తీసుకువెళ్తం అని తెలియజేస్తున్నాం. 78 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో ఇప్పటికీ ఇలాంటి సంఘటనలు మనం ఇంకా మారలేదు అనే సంకేతాన్ని తెలుపుతాయి, నియోజకవర్గంలో పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తుంటే కొందరు ఇలా చేయడం భావ్యం కాదు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయని వారు ఇప్పుడు ఇలాంటి వాటికి సపోర్ట్ చేస్తే ప్రజలు క్షమించరన్నారు. జరిగిన సంఘటన మీద పూర్తి దర్యాప్తు చేసి నిందితులను, వారికి అన్నివిధాలుగా సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలి అని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరారు.



# రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించే కుట్ర

**శాంతిభద్రతలు విఫలం అయ్యాయనేలా హత్యలు**
**హంతకులు ఎవరైనా వదిలి పెట్టబోం అన్న హోంమంత్రి అనిత**
**సభా స్థలిని పరిశీలించిన ఎస్పీ బిందుమాధవి**

అమరావతి,ఆగస్ట్14(సూర్యవాస్తవం): రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యం అవుతుందని చూపించేందుకే రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. కర్నూలులో టీడీపీ నేత హత్య కేసులో నిందితులు ఎంతటి వారైన కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎస్పీతో రెండుసార్లు సమీక్షించానని.. అగంతకులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో నాలుగు రాజకీయ హత్యలు జరిగితే అందులో ముగ్గురు టీడీపీ నాయకులు ప్రాణాలు కోల్పాయరని ఆవేదన వ్యక్తం చేశారు.. పెద్దల సభకు మచ్చ తెచ్చే విధంగా కొందరు ఎమ్మెల్సీలు ప్రవర్తన ఉంటుందని విమర్శించారు. డ్రైవర్ ను డోర్ డెలివరీ చేసిన వాళ్ళు, ఫ్యామిలీ గొడవలతో రచ్చ చేసుకునేవాళ్లు ప్రజాప్రతినిధులు అంటే జనానికి ఎటువంటి సంకేతాలు ఇస్తున్నామో చెప్పాలి.. అటువంటి వ్యక్తులను సభకు పంపించిన పార్టీ ఆలోచన చేసుకోవాలి అంటూ హితవు పలికారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూర్ గ్రామంలో దారుణ హత్య జరిగింది.. హోసూరు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు హత్యకు గురయ్యారు. ఉదయం బహిర్భూమికి వెళ్లిన శ్రీనివాసులను దుండగులు ముందే పథకం ప్రకారం కళ్ళలో కారం కొట్టి వేట కొడవళ్లతో అత్యంత దారుణంగా నరికి చంపారు. ఈ ఘటనతో హోసూర గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. మాజీ సర్పంచ్ పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబుకి ప్రధాన అనుచరుడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హోసూరు గ్రామంలో టీడీపీకి మంచి మెజార్టీ రావడం తర్వాత ఈ హత్య జరగడంతో రాజకీయంగా మరే ఇతర కారణాలతో హత్య జరిగి ఉంటుందా? అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. హత్య జరిగిన స్థలాన్ని ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించారు. క్లూస్ టీం, ఆధారాలనుసేకరించారు. డాగ్ స్క్వాడ్, హత్య జరిగిన ప్రదేశం నుండి హత్య అయిన వ్యక్తి ఇంటి దగ్గరికి వెళ్లితిరిగి హత్య ప్రదేశానికి డాగ్ స్క్వాడ్ చేరుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు పత్తికొండ ఆసుపత్రికి తరలించారు. నిందితులను పట్టుకుంటామని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాచర్యలు తీసుకుంటామని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. హత్య కేసులో ఇప్పటికే ఆధారాలు సేకరించామని బిందు మాధవ్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆయన.. స్థానిక పోలీసులు సహా గ్రామస్థులతో మాట్లాడారు. శ్రీనివాసులు తలపై వెనుక నుంచి గొడ్డలితో నరికినట్లు గుర్తించామన్నారు. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని .. నిందితుల కోసం వేట కొనసాగిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

# అదానికి ఉక్కు కవచంగా ప్రధాని మోడీ

**సెబీ అదాని బంధంపై దేశవ్యాప్త ఉద్యమం**
**సిపిఐ నేత నారాయణ ప్రకటన**

విజయవాడ,,ఆగస్ట్14(సూర్యవాస్తవం): సెబి అదానీ అంశంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అదానికి



ఇనుప కవచంలా మోదీ ఉన్నారని వ్యాఖ్యలు చేశారు. మోదీ వచ్చాక వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శిం చారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధానికి అహంభావం పెరిగిపోయిందని... ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా చర్యలు చేపట్టారన్నారు. ఎవరినైతే జైల్లో పెట్టారో వారే బంగ్లాదేశ్కు ప్రధాని అయ్యారన్నారు. హిందువులపై దాడులు చేస్తున్న వీడియోలు పెట్టి బీజేపీ పెద్ద యెత్తున ప్రచారం చేస్తున్నారన్నారు. వయనాడ్లో బాధితులను ఆదుకునేందుకు సీపీఐ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. పార్టీ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జోక్యాన్ని ఖండిస్తున్నామన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి జైల్లో ఉన్నందున మరొకరికి వేడుకల బాధ్యతలు అప్పగించారన్నారు. గవర్నర్ జోక్యం చేసుకుని అడ్డుకోవడం సరికాదన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తుల అంశంలో మాజీ మంత్రి కొడుకును అరెస్టు చేశారని.. జోగి రమేష్ విషయం ఒకటే బయటకు వచ్చింది, ఇంకా ఇలాంటి ఘటనలు చాలా ఉన్నాయని నారాయణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విషయాలపై దృష్టి పెడుతున్నారు కానీ రైతులపై సరైన దృష్టి పెట్టడం లేదని సీపీఐ నేత కె రామకృష్ణ అన్నారు. రైతులకు పంట నష్ట పరిహారానికి సంబంధించి ప్రీమియం చెల్లించలేదన్నారు. ఖరీఫ్ పూర్తవుతున్న పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వలేదన్నారు. ఇచ్చే పరిహారం సకాలంలో ఇస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి కర్నాటక ప్రభుత్వం వేగంగా స్పందించిందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అన్ని ప్రాజెక్టులను సందర్శించి నిర్వహణ కోసం పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

# జూనియర్ డాక్టర్పై సామూహిక అత్యాచారం.. హత్య

## కేసులో వెలుగులోకి వస్తున్న భయానక విషయాలు

## తక్షణం చర్యలు తీసుకోవాలని రాహుల్ డిమాండ్

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సూర్యవాస్తవం): పశ్చిమ బెంగాల్లో జూనియర్ డాక్టర్పై హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. ఈ కేసుకు సంబంధించిన భయానక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సామూహిక అత్యాచారం జరిగి ఉండొచ్చనే




అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఈ ఘటనపై స్పందించారు. ఈ దారుణంతో యావత్ దేశం ఉలిక్కిపడిందని, వైద్యవర్గాలు, మహిళల్లో అభద్రతా వాతావరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. 'బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి బదులు నిందితుడిని కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఆసుపత్రి, స్థానిక యంత్రాంగంపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మెడికల్ కాలేజ్ వంటి ప్రదేశాల్లోనే డాక్టర్లకు భద్రత లేకపోతే.. పై చదువుల కోసం ఆడపిల్లలను వారి తల్లిదండ్రులు బయటకు ఎలా పంపిస్తారు..? నిర్భయ కేసు తర్వాత కఠిన చట్టాలు వచ్చినప్పటికీ ఇలాంటి నేరాలను నిలువరించడంలో ఎందుకు విఫలం అవుతున్నాం. హాథ్రస్ నుంచి ఉన్నావ్, కథువా నుంచి కోల్కతా వరకు.. ఇలా వెలుగులోకి వస్తోన్న ఘటనలపై ప్రతిపార్టీ, సమాజం తీవ్ర చర్చ జరపాలి. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి‘ అని రాహుల్ పోస్టు పెట్టారు. బెంగాల్ హత్యాచార కేసులో బాధిత కుటుంబానికి ఎట్టిపరిస్థితుల్లోనూ న్యాయం జరగాలని, దోషులకు తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఘటనపై ఇప్పటికే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ స్పందించారు. ఇది హృదయవిదారక ఘటన అని వ్యాఖ్యానించిన ఆమె.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తృణమూల్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు ఆసుపత్రిలో గురువారం రాత్రి విధుల్లో ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆసుపత్రి సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఈ కేసులో పోలీసు వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్ను పోలీసులు అరెస్టు చేశారు. ఆమె మృతదేహానికి పోస్ట్మార్టం నిర్వహించగా.. పలు భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'ఆమె శరీరానికి అయిన గాయాలను చూస్తుంటే ఒక వ్యక్తి మాత్రమే దాడి చేసినట్లు కన్పించట్లేదు. మృతురాలి వ్యక్తిగత అవయవాల్లో 150 మిల్లీగ్రాములు వీర్యం ఉన్నట్లు పోస్ట్మార్టం నివేదికలో ఉంది. ఆ మోతాదు కేవలం ఒకే వ్యక్తికి సాధ్యం కాదు. ఇందులో ఎక్కువ మంది దారుణానికి పాల్పడి ఉండొచ్చు‘ అని అఖిల భారత ప్రభుత్వ వైద్యుల సమాఖ్య అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబర్ణ గోస్వామి అభిప్రాయపడ్డారు.

# వల్లభనేని వంశీ కేసుపై విచారణ

## 20 వరకు చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు

అమరావతి,ఆగస్ట్14(సూర్యవాస్తవం): గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై ఈనెల 20 వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ వంశీ దాఖలు చేసిన పిటిషన్పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. దీనిపై కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది. కృష్ణా జిల్లా గన్నవరంలోని తెదేపా కార్యాలయంపై దాడి కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. పలువురిని అరెస్టుచేసి రిమాండ్కు తరలించడంతో పాటు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని 71వ నిందితుడిగా చేర్చి గన్నవరం కోర్టుకు రిమాండ్ రిపోర్టు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేస్తారనే ఊహాగానాలు సాగుతున్నాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వంశీ నియోజకవర్గానికే రాలేదు. గత నెల 7న విజయవాడలోని నివాసానికి వచ్చిన సమయంలో తెదేపా శ్రేణులు దాడులకు దిగాయి. పోలీసు, కేంద్రబలగాలు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దాయి. అప్పటి నుంచి వంశీ ఎక్కడున్నారనే సమాచారం లేదు.



# పోస్టింగ్ ఇవ్వని ఐపిఎస్లకు మెమోలు

## నిత్యం ఆఫీసుకు హాజరు కావాల్సిందేనన్న డిజిపి

అమరావతి,ఆగస్ట్14(సూర్యవాస్తవం): ఏపీలో వెయిటింగ్లో ఉన్న ఐపీఎస్ అధికారులు రోజూ హెడ్ క్వార్టర్లలో రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశించారు. వెయిటింగ్లో ఉంటూ అందుబాటులో ఉండని సీనియర్ ఐపీఎస్లకు డీజీపీ ద్వారకా తిరుమలరావు మెమోలు జారీ చేశారు. వెయిటింగ్లో ఉండి హెడ్క్వార్టర్స్లో అందుబాటులో లేనివారికి మెమోలు ఇచ్చారు. ప్రస్తుతం వెయిటింగ్లో ఉన్న డీజీ ర్యాంకు అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్ సహా 16 మంది ఐపీఎస్ అధికారులకు మెమో జారీ అయ్యాయి. వెయిటింగ్ లో సీఐడీ మాజీ చీఫ్ సంజయ్, విజయవాడ మాజీ సీపీ కాంతి రాణా టాటా, కొల్లి రఘురామిరెడ్డి, అమ్మిరెడ్డి, విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి, రఘువీరా రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణ కాంత్ పటేల్, పాలరాజులకు డీజీపీ మెమో జారీ చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు డీజీపీ ఆఫీసులోనే ఉండాలని ఆదేశించారు. విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్లో సంతకం చేసి వెళ్లాలని డీజీపీ స్పష్టం చేశారు.

# 30వేల కోట్ల రైల్వేకాంట్రాక్ట్ వెనక్కి

## వందేభారత్ తయారీ సంస్థతో కాంట్రాక్ట్ రద్దు

న్యూఢిల్లీ,ఆగస్ట్14(సూర్యవాస్తవం): వందేభారత్ రైళ్లను తయారు చేసేందుకు నిర్ణయించిన రూ.30 వేల కాంట్రాక్ట్ను రద్దు చేస్తూ భారతీయ రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంది. సెమి-హై-స్పీడ్ రైల్వే సర్వీస్ అయిన వందే భారత్



ఎక్స్ప్రెస్ తయారీ, నిర్వహణ కోసం ఈ టెండర్ను పిలిచారు. ఇందుకోసం అల్స్టోమ్ ఇండియా 100 వందే భారత్ రైళ్ల టెండర్ను చేజిక్కించుకునేందుకు ముందుకు వచ్చింది. అయితే ఆ కాంట్రాక్ట్ని రద్దు చేసినట్టు అల్స్టోమ్ ఇండియా కూడా ధృవీకరించింది. భారతీయ రైల్వే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ.. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా తమని సంప్రదించవచ్చని తెలిపింది. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో అల్స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్గా నిలిచింది. రైల్వే శాఖ టెండర్ కమిటీ, అల్స్టోమ్ ఇండియా ఒక్కో రైలు తయారీ రేటుపై ఒప్పందంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఆల్స్టోమ్ ఇండియా ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్డింగ్ ధర వేయగా.. ఆ మొత్తం ఎక్కువగా ఉందని భారతీయ రైల్వే గుర్తించింది. అందుకే బిడ్డింగ్ రేటును రూ.140 కోట్లకు తగ్గించాలని అల్స్టోమ్ ఇండియాను అధికారులు కోరారు. కానీ.. ఆల్స్టోమ్ ఇండియా రూ.140 కోట్లకు తగ్గడానికి నిరాకరించింది. చివరగా రూ.145 కోట్ల చొప్పున ఒప్పందం కుదుర్చుకోవాలని కంపెనీ భావించింది. రూ. 30 వేల కోట్ల టెండర్కు బిడ్లు వేయడానికి వచ్చిన కంపెనీల్లో ఆల్స్టోమ్ ఇండియా బిడ్ అత్యల్పం కావడం గమనార్హం. మొత్తం 100 రైళ్ల తయారీకి ఈ టెండర్ జరిగింది. ఇతర బిడ్డర్ స్టాడ్లర్ రైల్, హైదరాబాద్కు చెందిన మేధా సర్వో డ్రైవ్లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్కు రూ.170 కోట్ల అత్యధిక బిడ్ వేశాయి. గతంలో 120 రైళ్లకు చేసుకున్న కాంట్రాక్ట్లో 200 వందే భారత్ రైళ్లకుగాను ఒక్కో ట్రైన్కు రూ.120 కోట్లకే బిడ్లు పూర్తయ్యాయి. అయితే కంపెనీలు తాజాగా బిడ్ ధరలు ఎక్కువగా కోట్ చేస్తుండటంతో రైల్వే శాఖ మరికొన్ని కంపెనీలకు ఆహ్వానం పలకనుంది. ఎక్కువ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని రైల్వే శాఖ తెలిపింది. కాగా.. రైలు సెట్లను డెలివరీ చేసిన తర్వాత వాటిని తయారు చేసిన కంపెనీకి భారతీయ రైల్వే శాఖ తొలి విడతగా రూ. 13 వేల కోట్లు చెల్లిస్తుంది. మిగిలిన రూ.17 వేల కోట్లు కంపెనీకి 35 ఏళ్లపాటు నిర్వహణ కోసం చెల్లించాలి. దేశంలో మొట్టమొదటి స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలే ఈ వందే భారత్ ఎక్స్ప్రెస్. దీన్ని ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన బలోపేతం అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' విజయ గాథకు అద్భుతమైన ఉదాహరణగా.. భారతీయ రైల్వేలు 2019లో వందే భారత్ ఎక్స్ప్రెస్ను ప్రారంభించాయి. మొదటి వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలును న్యూఢిల్లీ-కాన్పూర్-అలహాబాద్-వారణాసి మార్గంలో ఫిబ్రవరి 15, 2019న నడిపారు.

# మండువాస్ భోజనం బాగుంది

## మరోమారు విజయవాడలో రుచిచూసిన వెంకయ్య

విజయవాడ,ఆగస్ట్14(సూర్యవాస్తవం):
మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మంచి భోజన ప్రియుడు. పలు సందర్భాల్లో ఆయనే ఈ విషయం చెప్పారు. విజయవాడలో మండవాస్ హోటల్ చాలా ఫేమస్. వెంకయ్య నాయుడు బుధవారం మండవాస్ హోటల్ వచ్చారు. హోటల్ యజమాని మండవ వెంకట రత్నం సాదరంగా స్వాగతం పలికారు. హోటల్లో తెలుగు వంటకాల రుచిని వెంకయ్య నాయుడు చూశారు. అచ్చ తెలుగు వంటకాలను వెంకయ్య నాయుడు ఆరగించారు. 'నాకు ఇంటి భోజనం చాలా ఇష్టం. మండవాస్ భోజనం బాగుందని నా స్నేహితులు చెప్పారు. ఆ రుచి ఆస్వాదిద్దాం అని ఇక్కడికి వచ్చాను. హోటల్ వంటకాలు అద్భుతంగా ఉన్నాయి. మంచి రుచిగా ఉన్నాయి. శాకహారంతోపాటు మాంసాహార వంటకాలు తీసుకున్నాను. సంప్రదాయ వంటలు రుచిగా ఉంటాయి. కొందరు పాశ్చాత్య మోజులో పడి మన ఇంటి వంటలను మరచిపోతున్నారు. ఫాస్ట్ ఫుడ్ వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. యువత సంప్రదాయ వంటలను తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఆరోగ్యంగా ఉంటారు అని' వెంకయ్య నాయుడు అభిప్రాయ పడ్డారు.

# నేడు సీతారామకు ప్రారంభోత్సవం

## సిఎం చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరణ

## వైరాలో భారీ రైతు సభ.. చివరిదశ రుణమాఫీకి నిధుల విడుదల

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్ట్14( :
జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దశాబ్దాల సాగు నీటి కల సాకారం చేసే సీతారామ ప్రాజెక్ట్ను ఆగస్టు 15న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయనున్నారు. ముల్కలపల్లి మండలం పూసుగూడెం వద్ద పైలాన్ ఆవిష్కరించనున్నారు. పంప్ హౌస్ మోటార్లు స్విచ్ ఆన్ చేసి డెలివరి సిస్టర్న్ వద్ద గోదారమ్మకు సీఎం రేవంత్ పూజలు చేయనున్నారు. స్వాతంత్ర్యదినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు చేరుకోనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్లను ప్రారంభించిన అనంతరం అక్కడే భోజనాలు చేసుకుని వైరాలో జరుగనున్న భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించనున్నారు. అక్కడే తుదివిడత రుణమాఫీని కూడా ప్రారరంభించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ పర్యటన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్ట్ తన రాజకీయ జీవిత సంకల్పమన్నారు. వైరా రైతు రుణమాఫీ సభ చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్కు రూపకల్పన చేశామన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది‘ అని అన్నారు. ?ాగా... రెండు రోజుల క్రితం సీతారామ ప్రాజెక్టు ట్రయల్ రన్ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈనెల 11న పుసుగూడెం, కమలాపురం పంపుహౌస్?ల వద్ద మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్-2 ట్రయల్ రన్ను మంత్రులు ప్రారంభించారు. అలాగే ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులు రుణ విముక్తి కానున్నారు. సీతారమ ప్రాజెక్ట్ ప్రారంభం అనంతరం వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణాలను మాఫీ చేయనున్నారు. మూడో విడతగా లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రుణమాఫీ నిధులను వైరాలో సీఎం విడుదల చేనున్నారు. దాదాపు 14.45 లక్షల మందికి రుణమాఫీ అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రుణమాఫీకి అర్హులైన ఖాతాలను మొత్తంగా 32.50 లక్షలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు బడ్జెట్లో నిధులను కేటాయించింది. జులై 18న తొలి విడుతగా 11,4,412 మంది రైతులకు రూ.6034.97 కోట్ల నిధులను విడుదల చేసింది. తొలివిడతలో లక్ష వరకు రుణాలను ఏకకాలంలో మాఫీ అయ్యాయి. అలాగే జూలై 30 అసెంబ్లీ ప్రాంగణంలో రెండో విడత రుణమాఫీ నిధులను సర్కార్ విడుదల చేసింది. రెండో విడతలో లక్ష నుంచి లక్షన్నర వరకు ఉన్న రుణాలను మాఫీ చేసింది. 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ అయ్యాయి. అలాగే మూడో విడతలో లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకు రుణాలను సర్కార్ మాఫీ చేయనుంది. ఈక్రమంలో సిఎం రేవంత్ పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేశారు.

# అన్న క్యాంటీన్లకు కోటి విరాళం

## మంత్రి నారాయణకు భువనేశ్వరి చెక్కు అందచేత

అమరావతి,ఆగస్ట్14(సూర్యవాస్తవం): ఏపీ వ్యాప్తంగా పంద్రాగస్టు నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో అన్న క్యాంటీన్లకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రూ.కోటి విరాళం అందజేశారు. ఈమేరకు విరాళం చెక్కును మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఇచ్చారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్లు ఎంతో గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది ఎన్టీఆర్ నినాదమని ఆమె గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల ఆకలి తీర్చడానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి తన వంతుగా విరాళం అందించినట్లు తెలిపారు. ఐదు రూపాయలకే కడుపు నింపడం అనేది ఎంతో గొప్ప కార్యక్రమమన్న భువనేశ్వరి.. పేదలు, రోజు కూలీలు, కార్మికులకు అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. పేదల జీవన ప్రమాణాలు పెరిగేలా సంక్షేమ పథకాలు అందిస్తోన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఎన్ని సంక్షేమ పథకాలున్నా పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ లాంటి కార్యక్రమం మహోన్నతమైనదన్నారు. పేదల సేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని ఆకాంక్షించారు.

## మంత్రి పయ్యావుల కేశవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పి

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో బుధవారం రాష్ట్ర ఆర్థిక , ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి



పయ్యావుల కేశవ్ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ , అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.

## వాహనాల దారిమళ్లింపు

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చే వారి వాహనాలు పోలీసుశాఖ సూచించిన రూట్ల గుండా వెళ్లాలి
- ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, అధికారులు సహకరించాలని విజ్ఞప్తి
-ప్రజలకు అసౌకర్యం కల్గకుండా మరియు ప్రముఖుల భద్రత దృష్టిలో ఉంచుకునే ఈ సూచనలు
- అనంతపురం డీఎస్పీ టివివి ప్రతాప్

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నేడు నిర్వహించే 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వచ్చే ప్రముఖులు, ప్రజలు జిల్లా పోలీసుశాఖ సూచించిన రూట్లలోనే వెళ్లాలని అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న రాష్ట్ర ఆర్థిక %౬% ప్రణాళాక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ మరియు ఎమ్మెల్యేలు, ఎం.పి లు మరియు అనంతపురం రేంజ్ డి.ఐ.జి , జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ వాహనాలు పోలీస్ పెట్రోల్ బంకు ముందున్న రహదారి గుండా వెళ్లాలన్నారు. మిగితా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల వాహనాలు మరియు వేడుకల్లో పాల్గొనేందుకు, వీక్షించేందుకు వచ్చే ప్రజల వాహనాలు జడ్పీ ఆఫీస్ ముందున్న అంబేద్కర్ సర్కిల్ మీదుగా డీఎస్పీ ఆఫీస్, జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ రూట్ లో వెళ్లాలన్నారు. అదేవిధంగా... స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే విద్యార్థులు, వీక్షకులు ఉదయం 08:20 గంటలకంతా పరేడ్ మైదానంలో ఉండాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సంబరాలు

హిందూపురం టౌన్ ఆగస్టు 14. (సూర్య వాస్తవం)
హిందూపురం పట్టణం లోని హసనా బాద్ హాందర్డ్ గ్లోబల్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల లో అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ ఆధ్వర్యంలో నింకంపల్లి అబ్దుల్



రఖీబ్ సహకారం తో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మౌలానా ఇస్మాయిల్ అధ్యక్షతన భారత స్వాతంత్ర్య సంబరాలు ఘనంగా జరిగాయి విద్యార్థినీ విద్యార్తులు భారత స్వాతంత్ర్య ఉద్యమం గురించి ప్రసంగాలు వ్యాసాలు తదితర పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథి ఐ సీ డీ యెస్ అధికారి రెడ్డి రమణమ్మ చేతుల మీద ప్రశంసాపత్రాలు డిక్షనరీ పుస్తకాలు బహుమతి గా అందజేశారు ఉమర్ ఫారూక్ ఖాన్ మాట్లాడు తూ భారత స్వాతంత్ర్య సంబరాలు కార్యక్రమం వారతోత్సవాలు కార్యక్రమం ఈ వారమంతటా ఘనంగా నిర్వహిస్తామని అన్నారు దేశభక్తి జాతీయ సమైక్యత. దేశ సుస్థిరత దేశ అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ముస్లిం మైనారిటీ డెవలప్మెంట్ అధ్యక్షులు ఉబెదుల్లా హుసేన్ జమాత్ అహలే హదీస్ అధ్యక్షులు మౌలానా ఉస్మాన్ ఘనీ నాసిర్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణలు

విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు ఎంసీ నాగిరెడ్డి రచించిన' శతక మధురిమలు' 'బంధాలు ౹ బాధ్యతలు

మైదుకూరు సూర్య వాస్తవం
పుస్తకావిష్కరణలు విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు ఎంసీ నాగిరెడ్డి రచించిన' శతక మధురిమలు' 'బంధాలు ౹ బాధ్యతలు' అనే రెండు పుస్తకాలను 2024 ఆగస్టు 18 వ తేదీ ఉదయం 9.30 కు తిరుపతి రోడ్డు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ నగర్ శ్రీ రామకృష్ణ వానప్రస్థాశ్రమం, కడపలో ఆవిష్కరిస్తున్నట్లు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నిర్మాత కే బాబు రెడ్డి, విశిష్ట



అతిథిగా రాయలసీమ గ్రామీణ బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ జి వెంకటసుబ్బారెడ్డి, శతక మధురిమలు పుస్తక సమీక్షకులుగా డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, బంధాలు ౹ బాంధవ్యాలు పుస్తక సమీక్షకులుగా డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, ఆత్మీయ అతిథులుగా వానప్రస్థాశ్రమం కార్యదర్శి జి సుబ్బిరెడ్డి, కోశాధికారి బి శివరామిరెడ్డి, సభా సమన్వయకర్తగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి హాజరుకానున్నారని తెలియజేశారు.

## స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగేలా కృషి చేద్దాం

వేడుకలలో సౌకర్యాల కల్పన, భద్రత, పరేడ్ లలో ఎలాంటి లోపాలు లేకుండా శ్రమిద్దాం
జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15న ఘనంగా జరిగే 78వ స్వాతంత్ర్య వేడుకల భద్రత, బందోబస్తు మరియు " రియల్ టైం





ఫుల్ డ్రెస్ పరేడ్ రిహార్సల్స్" ను పరిశీలించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ. ఈ రిహార్సల్స్ లో భాగంగా... ముందుగా గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్ ను పరిశీలించారు.అనంతరం... పంద్రాగస్టు రోజున జాతీయ పతాక ఆవిష్కరణ, తదితర వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత సౌకర్యాలను సమీక్షించారు.పటిష్ట బందోబస్తు, ఏర్పాట్లతో



ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఒక్కరినీ డీ.ఎఫ్.ఎం.డీ ద్వారా తనిఖీ చేసి పంపాలని...స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రారంభం నుండి ముగిసే వరకు జరుగు అన్ని అంశాలను జిల్లా ఎస్పి పరిశీలించారు . వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచనలు... అనంతరం పోలీసు జాగిలాల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఆర్ ఐ లు రాముడు, మధు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటిపై దుష్ప్రచారం చేస్తున్నవారి మీద చర్యలు తీసుకోండి

**జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన తెలుగుయువత నాయకులు**
**దర్యాప్తు చేసి.. తగిన చర్యలు తీసుకోవాలని డీఎస్పీకీ ఎస్పీ ఆదేశం**
**మేము కూడా ప్రతిస్పందించగలం.. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆపారు**
**దుష్ప్రచారం చేస్తున్న వారికి సాకే లక్ష్మీనరసింహా హెచ్చరిక**

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై గత కొన్ని రోజులు కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహతో పాటు ఎస్సీ సెల్ నాయకులు జిల్లా ఎస్పీ మురళీ కృష్ణని కలిశారు. ఎమ్మెల్యే బంధువుల పేరుతో రేషన్ బియ్యం విక్రయించే వారిని, కోళ్ల వ్యాపారం చేసే వారిని బెదిరించినట్టు ఆడియోలతో దుష్ప్రచారం చేస్తున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంఘటనలతో ఎమ్మెల్యేకు గానీ, వారి బంధువులకు గానీ ఎలాంటి సంబంధం లేదని అయినప్పటికీ సోషియల్ మీడియాలో ఈ ఆడియోలకు ఎమ్మెల్యే పేరు జోడించి విష ప్రచారం చేస్తున్నారన్నారు. వరుసగా ఇలాంటి వాటిని వదలుతున్నారని.. ఇందుకు కారణమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ మురళీ కృష్ణ డీఎస్పీతో ఫోన్ లో మాట్లాడారు. ఈ ఫిర్యాదుపై వెంటనే దర్యాప్తు చేసి..ఇలాంటి ప్రచారం చేస్తున్నది ఎవరన్నది గుర్తించాలన్నారు. వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలన్నారు.

ఈ సందర్భంగా తెలుగు యువత అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ ఎంత మంది ఎన్ని కుట్రలు చేసినా.. ఎమ్మెల్యేగా దగ్గుపాటి మంచి విజయం సాధించారన్నారు. దీనిని జీర్ణించుకోలేక ఆయన్ని ప్రజల్లోనూ, పార్టీ ముందు చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ఈ ఆడియో కాల్స్ మాట్లాడిస్తున్నారన్నారు. వీటిపై సోషియల్ మీడియాలో ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. మేము కూడా దీనికి




తగిన విధంగా స్పందించే వారమని కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆపారన్నారు. ఏదైనా సరే చట్టపరంగానే ముందుకెళ్దామని ఎమ్మెల్యే సూచించారని అందుకే ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. మరోసారి ఇలాంటి సంఘటనలకు పాల్పడితే.. ఊరుకునేది లేదని హెచ్చరించారు. జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో సాకే లక్ష్మి నరసింహ స్వామి తోపాటు తెలుగుయువత నాయకులు నాగార్జున, నారాయణ స్వామి, గోపాల్, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాకు ఉపాధి కల్పించే పరిశ్రమలు తీసుకురండి

**ఎమ్మెల్యే పరిటాల సునీతకు రాప్తాడు ప్రజల విజ్ఞప్తి**
**3వ రోజు రాప్తాడులో కూడా అదే స్థాయిలో వినతులు**
**భూఅక్రమాలు, పింఛన్లపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు**
**నియోజకవర్గ కేంద్రంలో స్మశాన వాటిక సమస్య తీర్చలేకపోయారు**
**ప్రకాష్ రెడ్డి పనితీరు ఇంత అధ్వాన్నంగా ఉందన్న పరిటాల సునీత**

అనంతపురం (సూర్య వాస్తవం):
రాప్తాడు ప్రాంతంలో మహిళలకు, యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకునిరావాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రజలు విజ్ఞప్తి



చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా 3వ రోజు రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. ఇందులో ఎక్కువగా భూవివాదాలపైన ఫిర్యాదులు ఉన్నాయి. ఆన్ లైన్ లో పేర్లు మార్చారని, రెడ్ మార్క్ వేశారని, తమ పేరు మీద ఆన్ లైన్ చేయకుండా వేధిస్తున్నారని, మా భూములు మరొకరి పేరు మీదుగా రికార్డులు మార్చారని ఇలాంటి ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అలాగే అర్హత ఉన్నా పింఛన్లు ఇవ్వడం లేదని సునీత దృష్టికి తీసుకొచ్చారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో స్మశాన వాటిక భూమిని కొలతలు వేయించి హద్దులు ఏర్పాటు చేయించాలని సర్పంచి సాకే తిరుపాల్, కన్వీనర్ పంపు కొండప్ప కోరారు. మరోవైపు గతంలో మీరు జాకీ పరిశ్రమను తీసుకొచ్చారని.. కానీ ఆ తర్వాత అది మరో ప్రాంతానికి పోయిందన్నారు. వ్యవసాయం రోజు రోజుకీ తగ్గిపోతున్న నేపథ్యంలో మహిళలకు, అలాగే యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకుని రావాలని సునీతకు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ గతంలో జాకీ పరిశ్రమ తెస్తే.. కమీషన్ల కోసం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు దానిని వెళ్లగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ వచ్చి ఉండి ఉంటే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 10వేల మందికి ఉపాధి లభించేదన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని.. కచ్చితంగా ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో స్మశాన వాటిక సమస్య కూడా తీర్చలేని అసమర్థ పాలన ప్రకాష్ రెడ్డి చేశారన్నారు. పేదల భూములు కాజేయడం, రికార్డులు మార్చడం వంటి వాటితో ఐదేళ్ల పాలన సాగిందన్నారు. అధికారులు అసలైన హక్కుదారులకు భూములు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల విషయంలో రాజకీయాలు ఉండవని.. పార్టీలకతీతంగా ఎవరు ఏ సమస్యతో వచ్చినా పరిష్కరించాలని సునీత సూచించారు...

## కర్నూలు జిల్లాలో టిడిపి నేత దారుణ హత్య

కళ్లల్లో కారంచల్లి హతమార్చిన దుండగులు
వైకాపా మూకలు పద్ధతి మార్చుకోవాలి
హత్యలతో టిడిపిని బెదరించలేరు
శ్రీనివాసులు హత్యపై ఘాటుగా స్పందించిన లోకేశ్

కర్నూలు,ఆగస్ట్14(ఆర్ఎన్ఎ): జిల్లాలో తెదేపా నేత దారుణహత్యకు గురయ్యారు. పత్తికొండ మండలం హోసూరులో ఈ ఘటన చోటుచేసుకుంది. తెదేపా నేత వాకిటి శ్రీనివాసులు (45) బుధవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లగా దుండగులు ఆయన కళ్లలో కారం చల్లి దారుణంగా హతమార్చారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, గ్రామస్థులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. సమాచారం అందుకున్న డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ జయన్న ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి విచారణ చేపట్టారు. తెదేపా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు కూడా మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. హత్య ఘటనకు దారితీసిన పరిస్థితులను డీఎస్పీతో మాట్లాడారు. నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేకు శ్రీనివాసులు ప్రధాన అనుచరుడు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. వైకాపాకు చెందిన వారే హతమార్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీనివాసులు హత్య కేసును త్వరగా ఛేదిస్తామని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ద్వారా కేసును కొలిక్కి తెస్తామన్నారు. శ్రీనివాసులుకు గ్రామంలో ఎవరితో ఎలాంటి గొడవలు లేవని చెప్పారు. హత్య జరిగిన ప్రాంతానికి కిలోమీటర్ దూరంలో బీర్ సీసాలు గుర్తించినట్లు తెలిపారు. తల వెనుక భాగంలో మారణాయుధాలతో బలంగా దాడి చేసి చంపారని డీఎస్పీ వివరించారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూరులో తెదేపా నేత, మాజీ మాజీ సర్పంచి వాకిటి శ్రీనివాసులును వైకాపా మూకలు దారుణంగా హత్య చేశాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఎన్నికల్లో తెదేపా తరఫున కీలకంగా పనిచేశాడనే కక్షతో శ్రీనివాసులు కళ్లలో కారం కొట్టి కిరాతకంగా హతమార్చారని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో తిరస్కరణకు గురైన జగన్ అండ్ కో తమ పాత పంథాను మార్చుకోకుండా ఇటువంటి దురాగతాలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం శ్రేణుల సహనాన్ని చేతగానితనంగా భావించకూడదన్నారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై ప్రజా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. వైకాపా మూకల చేతిలో బలైన శ్రీనివాసులు కుటుంబానికి తెదేపా అండగా నిలుస్తుందని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. తెదేపా నేత శ్రీనివాసులు హత్యను పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఖండించారు. హోసూరులో తెదేపాకు భారీ మెజారిటీ రావడంలో శ్రీనివాసులుది కీలకపాత్ర అని పేర్కొన్నారు. హత్య వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు.

## హిందూపురం మున్సిపాలిటీ 16 వార్డు కన్వీనర్ గా ఆదిల్ బాషా నియామకం

హిందూపురం టౌన్ ఆగస్టు 14. (సూర్య వాస్తవం) హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో వార్డు కన్వీనర్ల నియామక సమావేశం జరిగింది. ఈ



సమావేశంలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 16 వార్డులో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఆదిల్ భాషకు మంచి పేరుంది తెలుగుదేశం పార్టీ నుండి 16వ వార్డు కన్వీనర్ గా నియమించారు ఆదిల్ బాషా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వార్డ్ లో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి జన్మదినం

అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)
రైల్వే కోడూరు వైసీపీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి జన్మదినోత్సవాన్ని స్థానిక వైసిపి కార్యాలయంలో ఘనంగాహా నిర్వహించారు. ఈ




సందర్భంగా మండలంలోని అతిరథ మహారథులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ని శాలువాలతో పూలమాలలతోనూ ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై చూపిస్తున్న అభిమానం మరువరానిదని వారి సేవకు ఎప్పుడు అంకితభావంతో పనిచేస్తానని రామిరెడ్డి ద్వజారెడ్డి అన్నారు .ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్ రెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ, రాజారెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, ఆర్ వి రమణ, కొప్పల శంకరయ్య, వైఎస్ కరిముల్లా, నాగరాజా, ఆంజనేయులు, బుల్లెట్ శివ, అనంతరాజుపేట షఫీ, శెట్టి గుంట షఫీ, జహంగీర్ వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో 3వ వార్షికోత్సవం

సిద్దవటం సూర్యవాస్తవం
సిద్దవటం మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో 3వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి



గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణ దారణం, వృతిక్ వరణం, ప్రధాన కలస స్థాపన, మృత్సంగ్రహణం, అంకూరార్పణము, దీక్షా హెూమము, గణపతి నవగ్రహ లక్ష్మీ నారాయణ రుద్రస్వాహాకారం, దుర్గా సూక్త, సుదర్శన మన్యుసూక్త, ఆయుష్య హెూమాలు, మహా పూర్ణహుతి కుంభాభిషేకం, బ్రాహ్మణ మహాదాశీర్వచనం, అన్న ప్రసాదం వితరణ జరిగింది. సాయంత్రం సీతా రామ చంద్ర స్వామి వార్ల కళ్యాణ మహెూత్సవాన్ని వేద పండితులు ప్రకాశం శర్మ ఆధ్వర్యంలో శ్రీ సాయి గంగాధర్, ప్రకాష్ శర్మ లు నిర్వహించారు.

## స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ నందిని.

కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ కడప వారి సహకారంతో స్థానిక గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు జ్యూట్ బ్యాగ్ తయారీ నందు ఉచిత శిక్షణ స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ నందిని, ఆర్సీటీ డైరెక్టర్ ఎం. అరీఫ్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కెనరా బ్యాంక్ మేనేజర్ నందిని మాట్లాడుతూ స్వయం సంవృద్ధి సాధనకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను మహిళలు వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. యూనిట్ పెట్టుకొనుటకు పి.యం. ఈ.జీ.పి. వంటి పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఆర్సీటీ డైరెక్టర్ యం. అరీఫ్ మాట్లాడుతూ కడపలో రెసిడెన్షియల్ క్యాంపస్ ద్వారా మహిళలకు టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ పురుషులకు డ్రైవింగ్, సెల్ ఫోన్ సర్వీసింగ్ వంటి శిక్షణా కార్యక్రమాలను భోజన వసతితో ఉచితంగా అందిస్తున్నామన్నారు. ట్రస్ట్ వారి విజ్ఞప్తి మేరకు దూర ప్రాంత మహిళలకు అవకాశముంటుందనే ఉద్దేశ్యంతో ఇక్కడ జ్యూట్ బ్యాగ్ తయారీ నందు ఉచిత శిక్షణ ప్రారంభించామన్నారు. ఈ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కెనరా బ్యాంక్ నందు కెనరా ఏంజల్ వంటి పొదుపు ఖాతాల ద్వారా భీమా సదుపాయం పొందవచ్చునన్నారు. ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారథి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు జ్యూట్ బ్యాగ్ ట్రైనింగ్ ఇస్తున్నందుకు ఆర్సీటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మహిళలకు టూల్ కిట్ లు అందరికి అందజేశారు.కార్యక్రమంలో ఆర్సీటీ కో ఆర్డినేటర్ జి. సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ ఏ. లక్ష్మి భవాని, ట్రస్ట్ కోఆర్డినేటర్ కె.లోకేష్, ట్రైనర్లు పాలెంకోట పద్మావతి, భావనీ, మహిళలు పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలను పూజించాలని సందేశాత్మక కళాజాత

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): రానున్న వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి గణపతి ని పూజించాలని కోరుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్ పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో




ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళజాతర బృందం సభ్యులు కళా జాత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టణ ప్రజలకు మట్టితో చేసిన వినాయకుడిని మాత్రమే పూజించాలని, పర్యావరణం పరిరక్షణ మన బాధ్యత అని, మన పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలని కళాజాత వారు పాటల ద్వారా మాటల ద్వారా ప్రజలకు చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శ్రీనివాసులు, ఏఈ అనిల్ కుమార్ రెడ్డి, ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళజాతర బృందం సభ్యులు రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రాలలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చెయ్యాలి: నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె (సూర్య వాస్తవం):
మండల కేంద్రాలలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు కాంగ్రెస్ నేత,రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి. పేదల ఆకలి తీర్చే సదుద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీమే కానీ వీటిని నగర,పట్టణ ప్రాంతాలకే పరిమిత%శీ% చెయ్యడం సమంజసం కాదన్నారు. పేదలు గ్రామీణ ప్రాంతాలలో కూడా వుంటారనీ అందుకని గ్రామీణ ప్రాంతాలలోనే పేదరికం ఎక్కువ ఉ ఒంటారని ఆయన అన్నారు.



వారికీ ఆకలి వుంటుందనీ గ్రామీణ పేదల పట్ల వివక్ష చూపడం సమంజసం కాదన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలనీ కోరారు. కనీసం మండల కేంద్రాలలో,మేజర్ గ్రామ పంచాయతీ లలో నైనా ఏర్పాటు చేయాలనీ తెలియజేశారు.

**గురుకుల పాఠశాలల దుస్థితి ఘోరం ...**

రాష్ట్రం లో 454 గురుకుల పాఠశాలలు,కళాశాలలు ఉన్నాయి.అందులో 189 యస్సీ,80 ఎస్టీ,124 బిసి,61 ఒసి వున్నాయన్నారు2.27 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారనీ తెలిపారు కాంగ్రెస్ నేత తులసి రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......20 వేల మంది సిబ్బంది ఉన్నారు. 3 నెలలుగా సిబ్బందికి జీతాలు లేవనీ అన్నారు. 5 నెలలుగా కూరగాయలు, గ్యాస్,పప్పులు,యితర సరుకులు సరఫరా చేసే సరఫరాదారులకు బిల్లులు చెల్లించలేదనీ ఇప్పటికైనా వెంటనే సిబ్బందికి పెండింగ్ జీతాలు, సరపరాధారులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు.

## పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు తప్పక చేయించుకోవాలి

ఖరీఫ్-2024, ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం
జిల్లాలో పంటలు సాగుచేసిన ప్రతి రైతు తప్పకుండా ఈ-పంట నమోదు చేసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి మండలం, సిబ్యాల గ్రామం, అనుంపల్లిలో ఖరీఫ్-2024 ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... రైతులు ఎంతో కష్టపడి పంటలు సాగు చేస్తుంటారని అనివార్య కారణాలవల్ల పంట నష్టం జరిగితే ప్రభుత్వం నుంచి వారికి ఆర్థిక సహాయం అందజేయడం



జరుగుతుందన్నారు.
కావున పంటలు సాగుచేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకుని ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేసుకోకపోతే ప్రభుత్వ ఆర్థిక సహాయం ఆందవన్నారు. కావున ప్రతి రైతు తప్పకుండా ఈ-పంట నమోదు చేసుకొని ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు.

## సిబ్యాల హౌసింగ్ కాలనీకి నీటి సమస్య పరిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



బుధవారం రాయచోటి మండలం, సిబ్యాల గ్రామంలోని హౌసింగ్ కాలనీకి గతంలో ఉన్న బోరుకు నూతన మోటర్ బిగించి హౌసింగ్ కాలనీకి స్విచ్ ఆన్ చేసి నీరు వదిలారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేకతలు చేపట్టడం జరుగుతుందన్నారు. నీటి సమస్య పరిష్కారానికి ఇప్పటికే దాదాపు 18 నూతన బోర్లు వేయడం జరిగిందని నేడు సిబ్యాల గ్రామంలో మరొక నూతన బోరు వేయడం జరుగుతోందన్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే పట్టణంలో నీటి సమస్య పరిష్కరించడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దేశ విభజన భయానక స్మారక దినం.. ఆగస్టు 14

పోతుగుంట రమేష్ నాయుడు

రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం : రాజంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బీజేపీ మరియు బీజేవైఎం ఆధ్వర్యంలో దేశ విభజన గాయాల స్మారక దినం సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంటు జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ "విభజన బాధలు ఎప్పటికీ మరిచిపోలేము లక్షలాది మంది మన సోదరులు మరియు సోదరీమణులు బుద్ధిలేని ద్వేషం మరియు హింస వలన స్థానభ్రంశం చెందారు మరియు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. వారి పోరాటాలు మరియు త్యాగాల జ్ఞాపకార్థంగా 14 ఆగస్టును విభజన భయానక దినోత్సవంగా జరుపుకుందాం" దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్ని గంటల ముందు పాకిస్థాన్ కు స్వాతంత్ర్యం వచ్చింది. ఆ దేశం భారత్ నుంచి విడిపోయింది. ఆ విభజన సమయంలో కొన్ని లక్షల మందిని ఊచకోత కోశారు. కొన్ని కోట్ల మంది నిరాశ్రయులయ్యారు. ఈ నేపథ్యంలోనే దానిపై ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. 14వ తేదీని ఇక నుంచి 'విభజన గాయాల/బయోత్పాత స్మారక / స్మృతి దినంగా గుర్తించనున్నట్లు ప్రధాని మోదీ ఇవాళ ప్రకటించారు. తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా ఆయన ఈ విషయాన్ని తెలిపారు. దేశ విభజన వల్ల కలిగిన బాధలను ఎన్నటికీ మరిచిపోలేమని ప్రధాని చెప్పారు. లక్షలాది మంది మన సోదరసోదరీమణులు చెల్లాచెదురయ్యారని, మతిలేని ద్వేషం, హింస వల్ల వేలాది మంది మరణించారని, వారి కష్టాలు, త్యాగాలకు గుర్తుగా ఆగస్టు 14వ తేదీన విభజన భయానక స్మృతి దినంగా పాటించనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. దేశ విభజన వల్ల ప్రజల్లో సామాజిక విభజనలు వచ్చాయని, సామరస్యం లోపించిందని, ఆ విష బీజాలను పారద్రోలేందుకు పార్టిషన్ హారర్స్ రిమెంబ్రెన్స్ డే నిర్వహించాలని మోదీ తెలిపారు. ఈ స్మృతి దినం ఏకత్వ స్ఫూర్తిని నింపాలన్నారు. సామాజిక సామరస్యం, మానవ సాధికారత మరింత బలోపేతం కావాలని మోదీ తెలిపారు.

**చరిత్ర:-**

వేర్వేరు మతాల ప్రాతిపదికన 1947లో 'రెండు దేశాల' ఆవిర్భావం జరిగింది. ఆ ఆవిర్భావ క్రమంలో కొన్ని పదుల లక్షల మంది తరతరాలుగా తమ పురిటిగడ్డ అయిన ప్రాంతాన్ని వదిలేసి, అనిశ్చితమైన, అగమ్యగోచరమైన ప్రాంతానికి శరణార్థులుగా వలస పోవాల్సి వచ్చింది. పశ్చిమ ప్రాతంలో దాదాపు కోటీ 12 లక్షల మంది, మరో మాటలో చెప్పాలంటే 78 శాతం మంది జనాభా అటు నుంచి ఇటూ, ఇటు నుంచి అటూ వలస వెళ్ళారు. వారిలో చాలామంది పంజాబ్ ప్రాంతానికి చెందినవారు. దాదాపు 53 లక్షల మంది ముస్లిమ్‌లు భారతదేశం నుంచి పాకిస్తాన్‌లోని పశ్చిమ పంజాబ్‌కు వెళ్ళి పోయారు. ఇక, పాకిస్తాన్ నుంచి 34 లక్షల మంది హిందువులు, సిక్కులేమో తూర్పు పంజాబ్‌కు వలస వెళ్ళారు. దేశ విభజన సందర్భంగా ఆరు లక్షల మంది చనిపోవడం జరిగింది హతమయ్యారు లక్ష మంది అత్యాచారానికి గురయ్యారు ఒక పోటీ 50 లక్షల మంది నిరాసులయ్యారు

**మానని గాయం... తీరని దుఃఖం...**
**– భారతదేశ విభజన**

"1947 శరత్కాలంలో భారత దేశానికి ఉత్తరాన పంజాబ్ ప్రాంతానికి నేను వెళ్ళాను. కొత్తగా పురుడు పోసు కున్న రెండు స్వతంత్ర దేశాలను కెమేరాలో బంధించడం మొదలుపెట్టేందుకని నేనక్కడికి చేరుకున్నాను. అప్పటికి, పెద్దయెత్తున ప్రజానీకం ఒక దేశం వైపు నుంచి మరో దేశం వైపునకు తరలిపోతోంది. భారత యూనియన్‌నూ, పాకిస్తాన్‌నూ కలిపే రోడ్లన్నీ రద్దీ వేళల్లో మన 'పులాస్కీ స్కై వే' (అమెరికాలోని బోస్టన్ రాష్ట్రంలో రద్దీగా ఉండే నాలుగు లేన్ల అతి పెద్ద బ్రిడ్జి), 'సన్‌సెట్ బోలెవార్డ్' (లాస్ ఏంజెల్స్‌లో హాలీవుడ్ ప్రముఖులతో నిండిన వీధి) ఉ




న్నట్లున్నాయి. అయితే, రెండు వైపులా వరుసగా సాగే మోటారు కార్లకు బదులు ఇక్కడ ఎడతెగకుండా ఎడ్ల బండ్లు, గాడిదల మీద ఎక్కిన మహిళలు, చిన్న పిల్లలనూ, వృద్ధులనూ తమ భుజాల కెత్తుకొని కాలినడకన సాగుతున్న పురుషులు కనిపించారు.
" ...ఆ మార్గ మధ్యంలోనే ఎందరో తల్లులు తమ పిల్లలకు జన్మనిచ్చారు. మరెంతోమంది ప్రాణాలు కోల్పోయారు. కొందరు కలరాతో మరణిస్తే, మరికొందరు శత్రుత్వం వహించిన మతోన్మాద వర్గాల దాడుల్లో ప్రాణాలు పోగొట్టుకున్నారు. అయితే, వారిలో చాలామంది మాత్రం ఆ జన ప్రవాహంలో నడిచీ నడిచీ డస్సిపోయి, రహదారి పక్కన కూర్చుండి పోయారు. మరణించడానికి సిద్ధమై, సహనంతో నిరీక్షించసాగారు...
"ఇలా అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు – రెండు వైపులకూ భారీయెత్తున జనం వలస పోవడం చూస్తే, నాకు బైబిల్‌లోని వాతావరణం గుర్తొచ్చింది. పాత నిబంధనల (గ్రంథంలో వచ్చే ఇజ్రాయల్ ప్రజల భారీ వలస నా స్ఫురణకు వచ్చింది. అయితే, భారతదేశ విభజనతో భారీయెత్తున వలస వెళ్ళిన ముస్లిమ్‌లు, సిక్కులు, హిందువులతో పోలిస్తే, ఇజ్రాయలీ వలస వారి సంఖ్య చిన్నబోతుంది. నేను ఫోటోలు తీస్తున్న సమయంలో... దాదాపు 50 లక్షల మంది ప్రజలు వలస పోతున్నారు. కాస్తంత దోవ దొరకగానే, వారిని అనుసరించడానికి మరికొన్ని పదుల లక్షల మంది నిరీక్షిస్తున్నారు. అత్యంత దయనీయమైన స్థితికి చేరిన ఈ లక్షల మందికి స్వాతంత్ర్యం అందించిన అత్యంత కఠినమైన, క్రూరమైన తొలి ఫలం ఇదే!". ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ రమణ రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర హిస్టరీ ఆధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా పని చేయాలి

- అవినీతికి ఆస్కారం లేకుండా చేయాలి
- ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిరుపేదలకు పారదర్శకంగా అందే టట్లు చూడాలి
- పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలి
- స్వాతంత్ర్య సమరయోధులు పెడబల్లె బాల యల్లారెడ్డి

చెన్నూరు కడప జిల్లా( సూర్య వాస్తవం) ఆగస్టు 14-
కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా పనిచేయాలని, అప్పుడే గ్రామాలలోని ప్రజలు స్వేచ్ఛాయుతంగా పచ్చని పంటల తో పశు సంపదతో చల్లగా ఉంటారని స్వాతంత్ర్య సమరయోధులు పెడ బల్లె బాల యల్లారెడ్డి అన్నారు, బుధవారం ఆయన సూర్య వాస్తవం తో మాట్లాడుతూ, 78 ఏళ్ల స్వతంత్ర భారత వనిలో నేటికీ పేదరికం పెళ్లబుకుతోందని దీనిని అధిగమించాలంటే గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం తోనే సాధ్యమని ఆయన అన్నారు, ఇప్పటికే ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు ఎన్నో పథకాలు తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు, ఇప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశన పయనిస్తున్నాయని, ఇప్పటికే రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు తీసుకురావడం సంతోషకరమన్నారు, ఈ పథకాలు పేదరిక నిర్మూలనకు ఎంతో దోహదపడతాయని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు, 103 ఏళ్లలో కూడా ఇంకా తన పనులు తాను చేసుకుంటున్నానని ఆయన తెలిపారు, స్వాతంత్ర్య ఉద్యమంలో:- దేశం పైన



ప్రేమతో తెల్ల దొరలపై తాము చేసిన పోరాటాలతో జైలు శిక్ష అనుభవించడం జరిగిందన్నారు, ఆరోజుల్లో తెల్ల దొరల ఆగడాల కు హద్దె లేదని, వారి ఆగడాలు అరికట్టడంలో యువకుడిగా తన వంతు పాత్ర పోషించడం జరిగిందని ఆయన తెలిపారు, భరతమాత పై ఉన్న అపారమైన ప్రేమతో, భక్తితో అప్పుడు యువకుల మైన మేము సమయతమై చెన్నూరు- కొండపేట మధ్య ఉన్న పెన్నా నది లో లెవెల్ కాజ్వెని తెల్లదొరలు దాటకుండా పగలగొట్టడం జరిగిందన్నారు, దీంతో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం తమ పై కేసు నమోదు చేసి జైల్లో ఉంచడం జరిగిందన్నారు, జిల్లాలో బ్రతికి ఉన్న ఏకైక వ్యక్తిని:- స్వతంత్ర సమరయోధులలో జిల్లాలో తానొక్కడినే బ్రతికి ఉన్నానని ప్రస్తుతం నా వయసు(103) సంవత్సరాలని పెడబల్లె బాల యల్లారెడ్డి అన్నారు, అందుకే మరింత గౌరవం దక్కిందని ఆజాతిక అమృత్ మహోత్సవాలలో భాగంగా తనకు జిల్లా అధికారుల తో పాటు, ప్రజా ప్రతినిధులు కూడా ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు, మహిళా సాధికార దిశగా సాగాలి:- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధికారత దిశగా పయనించాలని మహిళలు అన్ని రంగాలలో ముందుకు వస్తే దేశ అభ్యున్నతికి ఎంతో దోహద పడుతుందని ఆయన తెలియజేశారు, మహిళలు విద్యా, ఆర్థిక స్వాలంబన లభించినట్లయితే తమ కుటుంబమే కాకుండా, సమాజ శ్రేయస్సు కూడా బాగుంటుందని ఆయన అన్నారు,.

**:-అవినీతికి ఆస్కారం లేకుండా, పేదరిక నిర్మూలన కు పాటుపడాలి**

ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని అవినీతి రహిత పాలన అందించాలని, అలాగే కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లయితే, పేదరిక నిర్మూలన అంతం మొ%శీ%దించినట్లు అవుతుందని ఆయన అన్నారు, దీంతో భారతదేశం ఆర్థికంగా అన్నిరంగాల్లో ప్రపంచ దేశాల్లో మొదటి స్థానంలో ఉంటుందని, ఆయన అభిప్రాయపడ్డారు, భిన్న మతాలు, విభిన్న సంస్కృతులు కలగలిపిన భారతదేశం లో లేనటువంటి సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన కూడా అందరి సుఖశాంతుల తో విరజల్లుతున్న గొప్ప బావజాలమన్న దేశం నా దేశమని ఆయన తెలిపారు...

## పనిచేయని వీధి లైట్ .. ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పట్టణంలోని విజయనగరం వీధిలో గత కొన్ని రోజుల నుండి వీధి లైట్ పనిచేయడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు.



అసలే తమవీధి కాస్త ఇరుకైనదని, దానికి తోడు బైక్ లు ఎక్కువగా తిరుగుతూ వుంటాయని, వీధి లైట్ పనిచేయక పోతే ఈ రోడ్డు పై ఏమీ కనిపీయదని, పిల్లలను కానీ తాము కానీ రోడ్డు పైకి వెళ్లాలంటే ఇబ్బందికరంగా వుందని వివరించారు. కావున సంబంధిత అధికారులు స్పందించి ఇప్పటికైనా పనిచేయని వీధి లైట్ స్థానంలో నూతన లైట్ ను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

## హౌసింగ్ ఉపాధి పనులపై దృష్టి పెట్టండి

- ఎంపీడీవో శివప్రసాద్
- ఏపీవో డాక్టర్ వసంత కుమార్

దువ్వూరు, సూర్య వాస్తవం :
మండలంలో 23 గ్రామపంచాయతీలలో గృహ నిర్మాణ శాఖలో మంజూరై పూర్తయిన గృహాలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 90 రోజు పని దినాలు కల్పిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి శివ ప్రసాద్, ఉ




పాధి హామీ ఏపీవో డాక్టర్ వసంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారము స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మండలంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో శివప్రసాద్ ఏపీవో వసంత కుమార్ లు మాట్లాడుతూ గ్రామాలలో ఇల్లు పూర్తయిన వారికి ఉపాధి పనులు కల్పించాలని అలాగే రైతులు పండ్ల తోటల పెంపకం కొరకు ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు ఈనెల చివరికల్లా మొక్కలను నాటే కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు మండలానికి కేటాయించిన లేబర్ బడ్జెట్ను పూర్తి చేయించాలని వారు తెలిపారు కార్యక్రమంలో ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వెల్లాల ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం మండలం వెల్లాల సంజీవరాయస్వామి దేవస్థాన పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి భూమిపూజ చేశారు. వెల్లాల గ్రామంలోని వందల సంవత్సరాలనాటి సంజీవరాయస్వామి దేవస్థానానికి సుమారు 3కోట్ల 30లక్షల నిధులతో జీవనోద్ధరణ పనులు ప్రారంభించుటకు



వెల్లాలలోని సంజీవరాయస్వామివారిని దర్శించుకొని అనంతరం భూమిపూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోటా మహేశ్వరరెడ్డి, దేవాదాయశాఖ ఇంజనీరు అధికారులు ఎస్ఈ సతీష్, ఈఈ గంగయ్య, తెదేపా మండల మాజీ అధ్యక్షుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి చుట్టుప్రక్కల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## సర్వాంగ సుందరంగా ముస్తాబైన.. పోలీసు పెరేడ్ గ్రౌండ్

రిహార్సల్ ను పరిశీలించిన ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

కడప బ్యూరో సూర్యవాస్తవం
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పోలీసుల రియల్ టైం ఫుల్ డ్రెస్ కవాతు రిహార్సల్స్ ను కడప నగరంలోని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించారు. రియల్ టైమ్ ఫుల్ డ్రెస్ రిహార్సల్ లో భాగంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. అనంతరం కవాతు రియల్ టైం ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ ను ఎస్పీ పరిశీలించారు. సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. పోలీసులు, మరియు హోంగార్డ్స్ తో పాటు ఎన్.సి.సి, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల కవాతును పరిశీలించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు గ్యాలరీల ఏర్పాటు, కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లను, సౌకర్యాల గురించి సమీక్షించి జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్, అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్ ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఎ.ఆర్ డి.ఎస్పీ మురళీధర్, ఆర్.ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటాస్ పాల్గొన్నారు



## అతి వేగమే ప్రమాదానికి కారణం

లారీ ఢీ-ఇద్దరి మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు..

అన్నమయ్య జిల్లా(రైల్వే కోడూరు సూర్య వాస్తవం)
రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట ప్రధాన రహదారి వద్ద బుధవారం మధ్యాహ్నం అతివేగంతో లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారులు ఇద్దరు మృతి చెందగా మరో ఇరువురికి తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు ఈ సందర్భంగా రైల్వే కోడూరు మండలంలోని





అనంతరాజుపేట వద్ద మంగంపేట మైనింగ్ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న వెంకటసుబ్బయ్య సిద్దేశ్వర అనే ఇరువురు ఉద్యోగం చేస్తున్న సందర్భంలో కోడూరు పట్టణము నుండి మంగంపేటకు వెళుతున్న సందర్భంలో అనంతరాజుపేట వైకోట క్రాస్ రోడ్డు సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద అతివేగంతో ముందువైపు వెళుతున్న రెండు ద్విచక్ర వాహనదారులను లారీ ఢీకొనడంతో సిద్దేశ్వర, వెంకటసుబ్బయ్య అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇరువురు తీవ్ర గాయాలు అయినట్టు వారు తెలిపారు. మృతి చెందిన ఇరువురు కొత్త మంగంపేటకు చెందిన వారిగా గుర్తించారు మరో ఇరువురు తీవ్ర గాయాలు కావడంతో అత్యవసర చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జి సతీమణి ముక్కా వరలక్ష్మి రైల్వే కోడూరు హాస్పిటల్ లో వారిని పరామర్శించారు



# ప్రభాస్ సినిమాలో నేను లేను



వరుస విజయాలతో జోష్ మీదున్నారు ప్రభాస్. ఆయన హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన 'సీతారామం' బ్యూటీ మృణాల్ నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. ప్రభాస్‌తో మృణాల్ ఉన్న ఫొటోను ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ చేశారు. 'ఇది హను రాఘవపూడి చిత్రం ఫస్ట్‌లుక్' అని ఆ ఫొటోకు క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై మృణాల్ స్పందించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని కామెంట్ చేశారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అనే చర్చ మరోసారి మొదలైంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా ఓ పీరియాడికల్ డ్రామాగా ఈ చిత్రం రానుంది. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 17న రానున్నట్లు తెలుస్తోంది.

# డబుల్ ఇస్మార్ట్ కోసం రామ్ ఫీట్లు



థియేటర్లలో మాస్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే హీరో ఏదో ఒక రిస్కీ ఫీట్ చేయాల్సిందే. మూవీ లవర్స్ కోసం అలాంటి రిస్క్ చేసే యాక్టర్లలో ఒకడు రామ్ పోతినేని. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో రామ్ నటించిన చిత్రం డబుల్ ఇస్మార్ట్ (ఆనీబీశ్గి÷ తాపజీసబి). బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా పూరీ టీం ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానులు, సినీ జనాల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ సినిమా కోసం బాలీ (ఇండోనేషియా)కి వెళ్లి తక్కువ టైంలో తప్పనిసరి పరిస్థితుల్లో 18 కిలోలు బరువు తగ్గానని చెప్పాడు రామ్. కాగా ఈ మూవీలో గన్స్, రౌడీలతో స్టైలిష్ యాక్షన్ పార్టు ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెప్పకనే చెబుతున్నాయి. దీని కోసం రామ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. డబుల్ ఇస్మార్ట్ బీటీఎస్ స్టిల్స్ చూస్తే ఈ విషయం మీకే అర్థమవుతుంది. ఈ మూవీని నైజాంలో ప్రైమ్ షో ఫిలిమ్స్ విడుదల చేస్తుండగా.. తమిళనాడులో పాపులర్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీ శక్తి ఫిలిం ఫ్యాక్టరీ విడుదల చేస్తోంది. ఇప్పటికే ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ టీజర్, ట్రైలర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది.

**రెబల్ స్టార్ ప్రభాస్, బాలీవుడ్ నటి కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆదిపురుష్ బాక్సాఫీస్ వద్ద అట్టర్‌ఫ్లాప్‌గా నిలిచింది. ఇక ప్రభాస్ రాధేశ్యామ్ తర్వాత మరో డిజాస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఈ సినిమా పరాజయంపై తాజాగా స్పందించింది నటి కృతి సనన్. ఆదిపురుష్ ఫ్లాప్ అయినప్పుడు నేను చాలా బాధపడ్డాను. మనం ప్రాణం పెట్టిన సినిమాలు పరాజయం అయితే తీవ్ర కుంగుబాటుకు లోనవుతాం. కొన్నిసార్లు ఏడ్చేస్తాం. అయితే ఈ తప్పు ఎక్కడ జరిగిందోనని ఆలోచిస్తాం. ఎదుటివారి విశ్వాసాలు, మనోభావాలను దెబ్బతీయడం అనేది మా లక్ష్యం కాదు. ప్రతి ప్రాజెక్ట్ వెనుక ఉద్దేశం పాజిటివ్‌గానే ఉంటుంది.**

## ఆదిపురుష్ ఫెయిల్ కావడంతో ఏడ్చేశాను

అప్పుడప్పుడు అది కొందరికి నచ్చకపోవచ్చు. ఏది ఏమైనా ఈ అనుభవాల నుండి మనం చాలా నేర్చుకుంటాం. ఒక నటిగా నేను ఎప్పుడు పాజిటివ్‌గా ముందుకెళ్లాలి. తర్వాతి ప్రాజెక్ట్‌లపై దృష్టి పెట్టాలి. ఒక సినిమా హిట్ అవ్వడం అనేది చాలా అంశాల మీదా ఆధారపడి ఉంటుంది. అప్పటివరకు మన పనిని మనం 100 శాతం పూర్తి చేసుకుంటూ వెళ్లాలి అంటూ కృతి వెల్లడించింది. గతేడాది 'క్రూ', 'తేరీ బాతోన్ మే ఐసా ఉల్జా జియా' సినిమాలతో హిట్లు అందుకున్న ఈ భామ ప్రస్తుతం దోపట్టి అనే సినిమాలో నటిస్తుంది. బాలీవుడ్ నటి కాజోల్ దేవ్‌గణ్ నటిస్తున్న ఈ సినిమాకు శశాంక చతుర్వేది దర్శకత్వం వహిస్తున్నాడు.



**యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' తెరకెక్కిస్తున్న సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలుపుతూ అక్షయ్ పోస్ట్ పెట్టారు. ఆయన్ని టీమ్‌లోకి ఆహ్వానిస్తూ మూవీ యూనిట్ పంపిన లెటర్‌ను షేర్ చేశారు.**

## యశ్ టాక్సిస్ చిత్రంలో అక్షయ్ ఒబెరాయ్

'మీలాంటి ప్రతిభావంతులైన నటులతో కలిసి పనిచేసేందుకు 'టాక్సిక్' టీమ్ ఆసక్తిగా ఉంది' అంటూ అక్షయ్‌ను ప్రాజెక్ట్‌లోకి ఆహ్వానించింది మూవీ యూనిట్. ఈ చిత్రం ప్రకటించిన తర్వాత ఇప్పటివరకు ఇందులోని నటీనటులు గురించి వెల్లడించలేదు. మొదటిసారి అక్షయ్ భాగమైనట్లు తెలుపుతూ పోస్ట్ చేయడంతో అభిమానులు



సంబరపడుతున్నారు. ఈ ఏడాదిలో '÷టైర్'తో పలకరించిన అక్షయ్.. 'టాక్సిక్'తో కన్నడ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. యశ్ నటిస్తోన్న 19వ చిత్రమిది. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.





# బ్రిటీష్ సింగర్‌తో హార్దిక్ పాండ్యా డేటింగ్!

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా.. బ్రిటీష్ సింగర్ జాస్మిన్ వాలియాతో డేటింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియా వేదికగా హాట్‌టాపిక్‌గా మారాయి. అంతేకాకుండా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఇద్దరూ ఒకరినొకరు ఫాలో చేసుకుంటుండటంతో ఈ వార్తలకు బలం చేకూరుతోంది. ఇటీవల తాను ప్రేమించి పెళ్లి చేసుకున్న బాలీవుడ్ బ్యూటీ నటాషా స్టాంకోవిచ్‌తో హార్దిక్ పాండ్యా విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఇద్దరూ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. పరస్పర అంగీకారంతోనే తమ నాలుగేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నామని పేర్కొన్నారు. 'నాలుగు సంవత్సరాల పాటు కలిసి ఉన్న తర్వాత నటాషా, నేను విడిపోవాలని పరస్పర అంగీకారంతో నిర్ణయించుకున్నాం. కలిసి ఉండటానికి సాధ్యమైనంతగా ప్రయత్నించాం. ఇద్దరి ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎన్నో మధుర క్షణాల అనంతరం, కుటుంబం ఏర్పడిన తర్వాత విడిపోవడం కఠిన నిర్ణయమే. ఆగస్త్య మా ఇద్దరితోనూ ఉంటాడు. అతని సంతోషం కోసం సహ తల్లిదండ్రులా మేం అండగా ఉంటాం. ఈ కష్టమైన సమయంలో మా గోప్యతకు సహకరించాలని, మాకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం'అని హార్దిక్, నటాషా ట్యాగ్ లైన్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. విడాకుల అనంతరం నటాషా తన కుమారుడు అగస్త్యాతో కలిసి ముంబైని వదిలి సొంత దేశం సెర్బియా వెళ్లిపోయింది. ఇక విడాకులు తీసుకున్నా.. సోషల్ మీడియా వేదికగా ఈ జోడీ యాక్టీవ్‌గానే ఉంటుంది. నటాషా పోస్ట్‌లకు హార్దిక్ పాండ్యా లైక్ చేయడంతో పాటు కామెంట్ చేస్తున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కోల్పోయిన హార్దిక్ పాండ్యా.. శ్రీలంక పర్యటనలో టీ20 సిరీస్ మాత్రమే ఆడాడు. వ్యక్తిగత కారణాలతో వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యా గ్రీస్‌లో ఉన్నాడు. అక్కడే విశ్రాంతి సమయాన్ని గడుపుతున్నాడు. తన హోటల్‌లోని స్విమ్మింగ్ పూల్ ముందు నడుస్తున్న వీడియోను హార్దిక్ పాండ్యా సోషల్ మీడియాలో అప్ లోడ్ చేశాడు. ఈ వీడియోకు బ్రిటన్ సింగర్, టీవీ నటి జాస్మిన్ వాలియా లైక్ కొట్టారు. నాలుగు రోజుల క్రితం సరిగ్గా ఇదే ప్లేస్ లో వాలియా కూడా ఫొటో దిగి ఇన్ స్టాలో షేర్ చేయగా.. ఈ పోస్టుకు పాండ్యా లైక్ కొట్టాడు. గతంలోనూ వాలియా పెట్టిన పలు పోస్ట్‌లకు పాండ్యా కామెంట్లు చేశాడు. ఈ క్రమంలోనే వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇద్దరూ కలిసే విహారయాత్రకు వెళ్లారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. బ్రిటన్‌కు చెందిన జాస్మిన్ వాలియా నటి, సింగర్, యూట్యూబర్.. నివాసం ఇంగ్లండ్‌లోని ఎసెక్స్. టీవీ షోలు, రియాల్టీ షోల ద్వారా చాలా పాపులర్ అయ్యింది. సొంతంగా యూట్యూబ్ ఛానల్ పెట్టి పలు ఆల్బమ్‌లు చేసింది. ఆమె పాడిన 'బామ్ డిగీ' పాటను బాలివుడ్ సినిమాలో రీమేక్ చేశారు. బాలీవుడ్ సింగర్ ఆసిమ్ రియాజ్ తో కలిసి జాస్మిన్ ఓ మ్యూజిక్ వీడియో చేసింది.



# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో గెలిచేది ఆస్ట్రేలియానే

**ఆస్ట్రేలియా జట్టు మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్**

తమ సొంతగడ్డపై భారత్‌తో జరిగే ప్రతిష్టాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా విజయం సాధిస్తుందని ఆ జట్టు మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అన్నాడు. ఈ ఏడాది నవంబర్–డిసెంబర్‌లో జరిగే ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆస్ట్రేలియా 3–1తో గెలుస్తుందని పాంటింగ్ జోస్యం చెప్పాడు. ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన గత రెండు సిరీస్‌లను టీమిండియా 2–1తో కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. 2023లో భారత్ వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ సిరీస్ 2–2తో సమమవ్వగా.. డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత్ రిటైన్ చేసుకుంది. ఇంతకుముందు బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో నాలుగు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఉ



ండేవి. కానీ ఈ ఏడాది నుంచి ఐదు టెస్ట్‌లు నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే రికీ పాంటింగ్ ఆస్ట్రేలియా విజయం సాధిస్తుందని జోస్యం చెప్పాడు. 'ఈ సారి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ హోరాహోరీగా సాగడం ఖాయం. గత రెండు సిరీస్‌ల ఫలితాల నేపథ్యంలో సొంతగడ్డపై ఆసీస్ తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటి నుంచి ఐదు టెస్ట్ మ్యాచ్‌లు నిర్వహిస్తుండటం సిరీస్‌లో మరో కీలక పరిణామం. ఐదు మ్యాచ్‌లతో అందరూ ఉత్సాహంగా ఉన్నారు. డ్రాలు ఎక్కువగా ఉంటాయో లేదో తెలియదు. కానీ ఆసీస్ గెలవాలని కోరుకుంటున్నా. నేనెప్పుడూ ఆసీస్ గెలిచేందుకే సలహాలిస్తా. వ్యతిరేకంగా పనిచేయను. ఏదో ఒక మ్యాచ్ డ్రా కావచ్చు. లేదా ప్రతికూల వాతావరణం ఉండొచ్చు. ఏది ఏమైనా ఈ సిరీస్‌ను ఆసీస్ 3–1తో గెలుస్తుందని భావిస్తున్నా.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా వర్సెస్ భారత్ మధ్య నవంబర్ 22 నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ జరగనుంది. పెర్త్ వేదికగా నవంబర్ 22–26 వరకు తొలి టెస్ట్.. డిసెంబర్ 6–10 వకు అడిలైడ్ వేదికగా పింక్ బాల్ టెస్ట్, డిసెంబర్ 14–18 వరకు బ్రిస్బేన్ వేదికగా నాలుగో టెస్ట్, డిసెంబర్ 26 నుంచి 30 వరకు బాక్సింగ్ డే టెస్ట్ జరగనుంది.

# టీమిండియాకు కొత్త బౌలింగ్ కోచ్ గా మోర్నీ మోర్కెల్

టీమిండియా బౌలింగ్ కోచ్‌గా సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ మోర్నీ మోర్కెల్ సెలక్ట్ అయినట్లు క్రిక్ బజ్ తెలిపింది. ఆయన నియామకంపై త్వరలోనే బీసీసీఐ అధికారిక ప్రకటన చేయనుంది. టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ రికమెండ్ చేయడంతో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మోర్కెల్ సెప్టెంబర్ 1 నుంచి బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు సమాచారం. కాగా.. ఆయన పాకిస్తాన్, ఐపీఎల్ లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కోచ్‌గా పని చేశారు. కాగా.. గౌతం గంభీర్ టీమిండియా హెడ్ కోచ్ గా ఎంపికైన తర్వాత, మోర్నీ మోర్కెల్ భారత బౌలింగ్ కోచ్ గా నియమించాలని గంభీర్ పట్టు పట్టాడు. గతంలో గంభీర్, మోర్నీ మోర్కెల్ కలిసి లక్నో సూపర్ జెయింట్స్(%యా+%) తరపున కోచ్‌గా పని చేశారు. ఈ క్రమంలో బీసీసీఐ మోర్నెల్‌ను బౌలింగ్ కోచ్‌గా నియమించనున్నారు.



# ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్!

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి సూర్యకుమార్ యాదవ్‌కు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలోనే ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్‌కు టీమిండియా టీ20 సారథ్య బాధ్యతలు దక్కగా.. హార్దిక్ పాండ్యాను వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి కూడా తప్పించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలం జరగనుండటంతో ముంబై ఇండియన్స్ కూడా జట్టును రీబిల్డ్ చేయడంపై ఫోకస్ పెట్టింది. రిటెన్షన్ చేసుకోవాల్సిన ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టింది. మెగా వేలం రూల్స్ ప్రకారం నలుగురు నుంచి ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే అవకాశం ఉండటంతో జట్లన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. ఐపీఎల్ మెగా వేలానికి సంబంధించి ఇప్పటికే బీసీసీఐ ప్రణాళికలు మొదలుపెట్టింది. ఈ ఏడాది డిసెంబర్‌లో మెగా వేలం నిర్వహించే అవకాశం ఉంది









PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).